RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

తెలుగు దినపత్రిక



CITIZEN TIMES TELUGU DAILY

VOLUME: 17 | ISSUE: 233 | EDITOR: KANCHERLA SANDEEP KUMAR | VISAKHAPATNAM 19-3-2026 | Pages: 8 | Rs: 2/-

సంపుటి : 17 | సంచిక :233 | ఎడిటర్ : కంచర్ల సందీప్ కుమార్ | విశాఖపట్నం 19-3-2026 | పేజీలు : 8 | రూ: 2/-

## ఏపీలో దివ్యాంగులకు ఉచిత బస్సు..

# ప్రారంభించిన సీఎం చంద్రబాబు

### దివ్యాంగులతో కలిసి భోజనం చేసిన మంత్రి నారా లోకేశ్

### ప్రతి ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల

### అమెరికా వెళ్లడం నా జీవితంలో అత్యుత్తమ నిర్ణయం





**మంగళగిరి, సిటిజన్ టైమ్స్**

ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'దివ్యాంగ శక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. గుంటూరు జిల్లా మంగళగిరి బస్టాండ్‌లో దీన్ని ప్రారంభించిన అనంతరం దివ్యాంగులతో కలిసి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ తదితరులు పల్లె వెలుగు బస్సులో ప్రయాణించారు. డాన్‌బాస్కో స్కూల్ మీదుగా డోలాస్ నగర్, ప్రకాశ్‌నగర్, నులకపేట, ఉండవల్లి సెంటర్ మీదుగా పెనుమాక వెళ్లారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దివ్యాంగులకు అందుతున్న సంక్షేమ పథకాలు, వారి బాగోగుల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. పథకం ప్రారంభం సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజలు, కూటమి పార్టీల కార్యకర్తలు తరలివచ్చారు.

**దివ్యాంగులతో కలిసి భోజనం చేసిన మంత్రి నారా లోకేశ్..:** దివ్యాంగుల గౌరవం పెంచేలా ప్రజా ప్రభుత్వం కృషిచేస్తుందని విద్య, ఐటీ శాఖల

తరువాయి 2లో..

## 74 మంది

# ఎమ్మెల్యేలకు షాక్

### టికెట్లు నిరాకరించిన తృణమూల్ కాంగ్రెస్

### 291 మందితో జంబో జాబితా -సువేందుతో మమత ఢీ

### పార్టీ అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తున్న మమత



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి, తృణమూల్ అధినేత మమతా బెనర్జీ.. 74 మంది ఎమ్మెల్యేలకు షాకిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో వారికి టికెట్లు నిరాకరించారు. మంగ ళవారం 291 మందితో ప్రక టించిన జంబో జాబితాలో వారికి చోటు లభించలేదు. భవానీపుర్‌లో అసెంబ్లీ ప్రతిపక్ష నేత (భాజపా) సువేందు అధికారితో మమతా బెనర్జీ తలపడనున్నారు. కాళీఘాట్ లోని తన నివాసంలో ఆమె అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కోవడానికి, పాత కొత్తల

తరువాయి 2లో..

## ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి..


### ఖర్గే, వేణుగోపాల్‌తో కీలక భేటీ



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

సీఎం రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా పార్టీ అధిష్ఠానంతో కీలక సమావేశాలు జరుపుతున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో

తరువాయి 2లో..









### 'ఖేష్మ్' కూలితేనే హార్మూజ్‌పై పట్టు..!

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

హార్మూజ్ జలసంధిలోని ఓ భారీ దీవి ఇరాన్‌కు పెట్టని కోట.. దాదాపు 1,445 చదరపు కిలోమీటర్లున్న ఈ దీవి ఉప్పు రాతిశిలలతో ఏర్పడింది. పైకి దీని సౌందర్యం పర్యాటకులను ఆకర్షించినా.. దీని పాతాళంలో ఏకంగా ఓ మృత్యు నగరమే ఉంది. అదే హార్మూజ్ జలసంధిలోని 'ఖేష్మ్ ద్వీపం'. ఒకప్పుడు ఓపెన్ మ్యూజియంగా పేరున్న ఈ ప్రదేశం ఇప్పుడు ఇరాన్ అండర్‌గ్రౌండ్ మిసైల్ సిటీగా మారింది.

**దుర్భేద్యమైన బంకర్‌గా..!..:** ఈ ప్రదేశంలోని దుర్భేద్యమైన భూగర్భ చేసి ధ్వంసం చేశాయి. ఆ వెంటనే బహ్రెయిన్‌లోని అమెరికా సైనిక స్థావరంపై ఇరాన్ దాడి చేయడం.. ఈ ప్రదేశానికి ఉన్న ప్రాముఖ్యాన్ని తెలియజేస్తోంది.

**చారిత్రక ప్రాముఖ్యం..:** ఖేష్మ్ ప్రకృతి అందాలకు పెట్టింది పేరు. ఇక్కడి నమక్‌దాన్ ఉప్పు గుహ ప్రపంచంలోనే అతి పొడవైంది. దాదాపు 6 కిలోమీటర్ల పొడవు ఉంది. దీనికి తోడు గాలి, నీటి కోతతో ఏర్పడిన ప్రత్యేక శిలలతో ఏర్పడ్డ వ్యాలీ ఆఫ్ స్టార్స్ కూడా అద్భుతంగా ఉంటుంది. ఇక్కడి 'హరా' మడఅడవి అరుదైన

తరువాయి 2లో..

### దేవెగౌడపై ఖర్గే వ్యాఖ్యలు..

## మోదీ నవ్వులు



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

రాజ్యసభలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. అనేక అంశాలపై అధికార, విపక్ష నేతల మధ్య వాడీవేడీ చర్చ జరిగే సభలో నేడు ఆహ్లాదకర వాతావరణం కనిపించింది. జేడీఎస్ అధినేత దేవెగౌడ సహా పలువురి సభ్యుల పదవీకాలం ముగియనుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే (మీఖ్రీశ్రీఅఝితీయబఅఖ ఖష్ట్రుతీస్త్రవ) వీడ్కోలు ప్రసంగం చేశారు. ఈ క్రమంలో మాజీ ప్రధాని దేవెగౌడను ఉద్దేశిస్తూ.. 'ప్రేమ, పెళ్లి' పదాలను ఉపయోగించడంతో సభలో నవ్వులు విరిశాయి. ఖర్గే మాటలతో ప్రధాని మోదీ కూడా నవ్వులు చిందించారు. "దేవెగౌడతో

తరువాయి 2లో..







## ఎడిటోరియల్

# 2028లో తెలంగాణ ఎన్నికలు ఉండవా?

తెలంగాణ అసెంబ్లీకి 2028లో ఎన్నికలు జరిగే అవకాశం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. 2029లో దేశంలో జమిలి ఎన్నికలు జరగనున్నందున, 2028లో జరగాల్సిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఆరు నెలలు వాయిదా పడే అవకాశం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. బుధవారం ఢిల్లీ వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై ముఖ్యమంత్రి మాట్లాడారు. టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు సంబంధించిన డ్రగ్స్ కేసుపైనా సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశంలో జమిలి ఎన్నికలు జరిగే అవకాశం ఉందని కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం రాజకీయంగా విస్తృత చర్చకు దారితీస్తోంది. దేశవ్యాప్తంగా ఎన్నికలు ఒకేసారి నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా ప్రయత్నిస్తోంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఈ దిశగా కేంద్రం అడుగులు వేయనుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం విశేషం. ప్రస్తుతం దేశంలో ఐదు రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఇలాంటి పరిస్థితుల్లో మరో మూడేళ్లలో దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు జరగనున్నాయని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడంతో హాట్ డిబేట్ కు తెరతీసినట్టైందని అంటున్నారు. జమిలి ఎన్నికలు వస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరో ఆరు నెలలు బోనస్ గా వచ్చినట్లే చెబుతున్నారు. విపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో తన పదవీకాలంలో ఆరు నెలలు వదులుకుని ఎన్నికలకు వెళితే, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ వైఖరి వల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆరు నెలల కాలం కలిసివచ్చినట్లుగా వ్యాఖ్యానిస్తున్నారు. అదే సమయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఒకేసారి ఎన్నికలు జరిగితే, రాష్ట్ర ప్రభుత్వానికి మేలు జరుగుతుందనే అభిప్రాయం కూడా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఢిల్లీ చిట్ చాట్ లో రేవంత్ రెడ్డి మొయినాబాద్ డ్రగ్స్ పార్టీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్ కు స్టేషన్ బెయిలు ఇచ్చి పంపేయడంపై ప్రభుత్వం విమర్శలు ఎదుర్కొంటోంది. దీనిపై తాజాగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొయినాబాద్ డ్రగ్స్ పార్టీపై సిట్ విచారణకు ఆదేశించామని గుర్తు చేశారు. టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ కు స్టేషన్ బెయిలు ఇవ్వడంలో తమ ప్రమేయం ఏమీ లేదని స్పష్టం చేశారు. కాగా, ఢిల్లీ పర్యటనలో కాంగ్రెస్

## జిల్లా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు..

### నేడు సూర్యకళ మందిరంలో ఉగాది వేడుకలు

### – జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ బ్యూరో ఇన్చార్జ్ సిట్ జన్ టైమ్స్ మార్చి 18**

కాకినాడ జిల్లా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ ఉగాది తెలుగు సంవత్సరాది వేడుకలను ఈ నెల 19వ తేదీ గురువారం ఉదయం 9-00 గంటలకు స్థానిక సూర్యకళా మందిరం ఆడిటోరియంలో ఘనంగా నిర్వహిస్తున్నామని మండలి చైర్మన్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలు సాంప్రదాయ రీతిలో శుభ మంగళ నాదస్వరంతో ప్రారంభమై, వేదపఠనం, మహదాశీర్వచనం, పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనం, సాంస్కృతిక కార్యక్రమాలతో జరుగుతాయన్నారు. అలాగే రాష్ట్రప్రభుత్వ ఆదేశాల కనుగుణంగా దేవాదాయ శాఖ ఆద్వర్యంలో పండిత సత్కార కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరై జిల్లా ప్రజలకు శుభకాంక్షలు తెలిపి, కవులు, పండితులు, కళాకారులను సత్కరిస్తారని ఆయన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తెలుగు ప్రజల సంస్కృతి సాంప్రదాయాల వైభవాన్ని చాటూతూ జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ఈ ఉగాది వేడుకలకు అందరూ ఆహ్వానితులేనని జిల్లా కలెక్షర్ తెలిపారు.

## ఏపీలో దివ్యాంగులకు ఉచిత బస్సు..

# ప్రారంభించిన సీఎం చంద్రబాబు

మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే ‘దివ్యాంగ శక్తి’ పథకాన్ని ప్రారంభించారు. మంగళగిరి బస్ స్టేషన్ నుంచి పెనుమాక వరకు దివ్యాంగులతో కలిసి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రి లోకేశ్ ప్రయాణించారు. అనంతరం ఉండవల్లి నివాసంలో ‘దివ్యాంగ శక్తి పథకం’ లబ్ధిదారులతో జరిగిన ఆత్మీయ విందు సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులను ఆత్మీయంగా పలకరించిన మంత్రి లోకేశ్, తన పక్కన కూర్చొన్న శివనాగరాజు, సౌభాగ్య, ఖాశీంబి, అన్నపూర్ణమ్మలతో మమేకమై మాటామంతీ కలిపారు. వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దివ్యాంగుల గౌరవం పెంచాలని, వారిలో పట్టుదల ఎక్కువ అని అన్నారు. అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని తెలిపారు. వారి నుంచి ఎంతో నేర్చుకోవచ్చని అన్నారు. వికలాంగుల ఆత్మగౌరవం ముఖ్యమని లోకేశ్ పేర్కొన్నారు. సమాజంలో కూడా మహిళలను కించపరిచే పదాలను అందరూ విడనాడాలని, ఇందుకోసం తాను పోరాడుతున్నానని అన్నారు.

**ప్రతి ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల**

“కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే డీఎస్సీ ద్వారా 16వేల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేశాం. ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల చేస్తున్నాం. ఇకపై ప్రతి ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల చేసేలా చర్యలు తీసుకుంటాం. ప్రైవేటు రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు రావడం ద్వారా ఎక్కువ సంఖ్యలో ఉద్యోగ, ఉపాధి కల్పన జరగుతుంది. అందుకే అనేక కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తున్నాం. మంగళగిరిలో ప్రభుత్వ భూమి లభ్యత చాలా తక్కువగా ఉంది. అందుకే కాజా వద్ద 75 ఎకరాల భూమి కొనుగోలు చేస్తున్నాం. మంగళగిరికి 4,5 ఐటీ కంపెనీలను తీసుకువస్తాం. సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తుంది” అని లోకేశ్ తెలిపారు.

**అమెరికా వెళ్లడం నా జీవితంలో అత్యుత్తమ నిర్ణయం**

స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఎంతో లబ్ధి చేకూరుతోందని లోకేశ్ అన్నారు. స్త్రీలు ఎవరిపై ఆధారపడకూడదని అభిప్రాయపడ్డారు. ఇంటర్ తర్వాత అమెరికా వెళ్లడం తన జీవితంలో అత్యుత్తమ నిర్ణయమని తెలిపారు. అందుకే నా సొంత కాళ్లపై నిలబడగలిగానని, దాదాపు 8 ఏళ్లు నేను అమెరికాలో ఉన్నానని వెల్లడించారు. చదువుతో పాటు ఉద్యోగం చేశానని, దీంతో తనకు ఎంతో అవగాహన వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల యోగక్షేమాలను, ప్రభుత్వం నుంచి అందుతున్న లబ్ధిని ఈ సందర్భంగా మంత్రి అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ అందుకున్న తర్వాత ఐవీఆర్ఎస్ కాల్స్, సీఎం సందేశం వస్తున్నాయా అని వాకబు చేశారు. తమ పిల్లలకు ఉద్యోగ అవకాశం కల్పించడంతో పాటు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఈ సందర్భంగా మంత్రిని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వంలో అన్నివిధాల అండగా ఉంటామని మంత్రి లోకేశ్ వారికి హామీ ఇచ్చారు. వారితో కలిసి ఫోటోలు దిగారు.

# పాతాళ నగరంపై ట్రంప్ గురి..

పక్షులకు వేదిక. ఈ దీవిపై లఫ్ట్ గ్రామంలోని తల అనే సహజసిద్ధ బావులు 2,000 ఏళ్ల నాటివి. 2006లో దీనికి యునెస్కో గుర్తింపు కూడా లభించింది. ఖేష్మ్ జియోపార్క్ పర్యాటకులను ఆకర్షించేది. గతంలో పోర్చుగీస్, బ్రిటిష్ సామ్రాజ్యాధిపతులు ఈ ద్వీపాన్ని స్వాధీనం చేసుకొని పాలించారు. హర్మూజ్ పాలకులు 1301లో టార్టర్ల దాడుల నుంచి తప్పించుకోవడానికి మొత్తం సంస్థానాన్నే ఈ ద్వీపానికి తరలించారు. ఇది నీటి నిల్వలకు చాలా ప్రసిద్ధి చెందిన ప్రాంతం. 1552లో అట్టమాన్ కమాండర్ పీరి రీస్ దీనిని స్వాధీనం చేసుకొన్నాడు. ఆ తర్వాత పోర్చుగీస్, బ్రిటీష్ ఇండియా పాలించాయి. తర్వాత రెజా షా పహ్లావి పాలన మొదలైంది. ఆ తర్వాత ఇది ఇరాన్ (×తీఘుఅ) చేతికి వెళ్లింది.

**హర్మూజ్‌పై అమెరికా పట్టు సాధించాలంటే..**

ప్రపంచ చమురు వాణిజ్యానికి కీలక మార్గమైన హర్మూజ్‌ను గుప్పిట బంధించాలంటే ఇరాన్ చమురు గుండెకాయ ఖర్గ్ ద్వీపంతో పాటు ఖేష్మ్ మిసైల్ సిటీని కూడా నిర్వీర్యం చేయడం అమెరికాకు చాలా ముఖ్యం. ఖర్గ్‌ను స్వాధీనం చేసుకొని.. ఖేష్మ్ ఇరాన్ చేతిలో ఉంటే హర్మూజ్‌పై పట్టు లభించదు. ఈ క్రమంలో మంగళవారం అమెరికా హర్మూజ్ సమీపంలోని భూగర్భ క్షిపణి స్థావరాలపై జీబీయూ-72 అడ్వాన్స్‌డ్ 5కే పెనట్రేటర్లతో విరుచుకుపడింది. ఈ మేరకు సెంట్రల్ కమాండ్ మార్క్ చేసిన లొకేషన్ కూడా ఖేష్మ్ ఐలాండ్‌కు చాలా దగ్గర్లోనే సూచిస్తోంది. ఈ రకం బాంబులు అమెరికా సర్వీసులోకి 2021లో ప్రవేశించాయి. జీపీఎస్ గైడెన్స్‌తో ఇవి లక్ష్యాన్ని ఛేదించగలవు. కొన్నిరకాల పరిస్థితులు తలెత్తగానే పేలిపోయేలా వీటిని తయారుచేశారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా ఇవి లక్ష్యాన్ని చేరుకొంటాయి. మరోవైపు ఖర్గ్‌లోని ఇరాన్ సైనిక స్థావరాలను అమెరికా తుడిచిపెట్టింది. ఇప్పటికే భూతల ఆపరేషన్లకు సిద్ధం చేసేలా యూఎస్ఎస్ ట్రిపోలి అనే ఉభయ చర నౌకను దాదాపు 2,500 మంది మెరైన్ ఎక్స్‌పెడైటినరీ యూనిట్ కమాండోలను జపాన్‌లోని ఒకినావా స్థావరం నుంచి పశ్చిమాసియాకు తరలిస్తోంది. తాజాగా ఇవి మలక్కా జలసంధిని దాటినట్లు వార్తలొస్తున్నాయి.

## దివ్యాంగ శక్తి పథకం ద్వారా దివ్యాంగులకు

# ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం

**కాకినాడ బ్యూరో ఇంచార్జ్ సిట్ జెన్ టైమ్స్ మార్చి 18**



ఆర్టీసీ బస్ స్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు దివ్యాంగులతో కలిసి అధికారులు,నేతల ప్రయాణం ఉగాది పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ప్రత్యేకంగా “దివ్యాంగ శక్తి” పథకాన్ని ప్రారంభించిందని. ఈ పథకం కింద 40 శాతం పైగా వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు, వారితో పాటు వచ్చే సహాయకులకు 50 శాతం రాయితీ కల్పిస్తుందని ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కాకినాడ జిల్లా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నేటి నుంచి అమలు చేస్తున్న “దివ్యాంగ శక్తి పథకం” దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం కాకినాడ ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ పట్టణం ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, కాకినాడ రూరల్ ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నేటి నుంచి రాష్ట్రంలో మరో మంచి పథకం ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. గతంతో పోలిస్తే ఈసారి పథకంలో కొని కీలక మార్పులు చేయడం జరిగిందని తెలిపారు. ముందుగా కొన్ని వర్గాలకే పరిమితమైన ఈ ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాలను, ఇప్పుడు 21 రకాల అంగవైకల్యాలున్న వారందరికీ విస్తరించినట్లు చెప్పారు. 40 శాతం పైగా వైకల్యం ఉన్న ప్రతి దివ్యాంగుడికి ఉచిత ప్రయాణం అందుబాటులో ఉంటుందని వివరించారు. స్త్రీ శక్తి పథకానికి ఉపయోగించే ఐదు రకాల బస్సులకు పూర్తి ఉచితంగాను ఏసీ, డీలక్స్ బస్సుల్లో 50 శాతం రాయితీ ఉంటుందని తెలిపారు. కాకినాడ జిల్లాలో ఇప్పటివరకు 2,600 మంది దివ్యాంగులకు మాత్రమే బస్సు ప్రయాణం చేసేందుకు ఉచితపాసులు ఉండేవని ఈ పథకం ప్రారంభం కావడంతో ఈ సంఖ్య 20 వేలు వరకు పెరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. స్త్రీ శక్తి పథకానికి ఉపయోగించే ఐదు రకాల బస్సులకు సంబంధించి కాకినాడ జిల్లాలో 155 బస్సులను ఈ పథకానికి వినియోగించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. కాకినాడ పట్టణ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ద్వారా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగుల పట్ల గొప్ప నిర్ణయం తీసుకున్నారన్నారు. 2024 లో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు పెన్షన్ పెంపు, ఉచిత బస్సు ప్రయాణం వంటి చర్యలు ప్రభుత్వ సంకల్పాన్ని తెలియజేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రజలు కూడా దివ్యాంగులకు బస్సుల్లో కేటాయించిన సీట్లలతో గౌరవించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తన దృష్టికి వచ్చిన దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు తెలిపారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ మాట్లాడుతూ... దివ్యాంగ శక్తి పథకం దివ్యాంగులకు ఎంతో ఉపయోగపడుతుందని, ఉద్యోగాలు, వైద్యం, కుటుంబ అవసరాల కోసం ప్రయాణాలు సులభం అవుతాయని అన్నారు. దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు ఆదినారాయణ మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఎప్పుడూ అందుబాటులో ఉండి దివ్యాంగుల సమస్యలు పరిష్కరిస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వం దివ్యాంగుల సమస్యలను గుర్తించి తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని తెలిపారు. అనంతరం కాకినాడ ఆర్టీసీ బస్టాండ్ లో దివ్యాంగ శక్తి పథకానికి సంబంధించిన బస్సులను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కొండబాబు ఇతర ప్రజాప్రతినిధుల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి బస్సును ప్రారంభించారు. అక్కడ నుంచి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కొండబాబు, కాకినాడ రూరల్ ఎంపీపీ అనంతలక్ష్మి, రూరల్ ఎంపీడీవో సతీష్ కుమార్ మూడు వేరువేరు బస్సులలో దివ్యాంగులతో కలిసి బస్సు ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మతో కలిసి దివ్యాంగులతో బస్సులో ప్రయాణించారు. ఈ బస్సు ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి భానుగుడి, నాగమల్లి తోట మీదుగా సర్పవరం వరకు, తిరిగి అదే దారిలో భానుగుడి బ్రిడ్జి మీదుగా బస్సు కలెక్టరేట్ కు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బస్సులో ప్రయాణిస్తున్న దివ్యాంగుల చిన్నారులు, మహిళలు, విద్యార్థులతో ముచ్చటించారు. ప్రభుత్వం నేటి నుంచి ప్రారంభించిన దివ్యంగ శక్తి ఉచిత బస్సు ప్రయాణం, దివ్యాంగులు వసతి గృహాల్లో అందుతున్న సదుపాయాలు, చదువు, కుటుంబ నేపథ్యం, వారి అవసరతలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దివ్యాంగ శక్తి పథకం దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వివేకానంద హాలులో దివ్యాంగులు వారి సంరక్షకులకు భోజన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్, మాజీ ఎమ్మెల్యే వర్మ దివ్యాంగులతో కలిసి ముచ్చటిస్తూ భోజనం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా రవణాధికారి ఎం.శ్రీనివాసు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడి ఏవై. శ్రీనివాసు, ఉమా మనోవికాస కేంద్రం ఈడీ ఎస్పీ.రెడ్డి, వివిధ పాఠశాలల నుంచి వచ్చిన దివ్యాంగ విద్యార్థులు, దివ్యాంగుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

# 74 మంది ఎమ్మెల్యేలకు షాక్

కలయికకు, సంస్థాపరమైన సమతుల్యతకు, భాజపా దూకుడుకు అడ్డుకట్ట వేయడానికి మమత ప్రాధాన్యమిచ్చారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. మొత్తం 294 స్థానాల్లో 291 చోట్ల తాము పోటీ చేస్తున్నామని, మిగిలిన 3 సీట్లను డార్జిలింగ్ హిల్స్‌లోని భారతీయ గూర్ఖా ప్రజాతాంత్రిక్ మోర్చాకు కేటాయించామని తెలిపారు. పార్టీకున్న 224 మంది ఎమ్మెల్యేల్లో 135 మందికి మళ్లీ టికెట్లు దక్కాయి. 15 మంది సీట్లు మారాయి. 2021 ఎన్నికల్లో నందిగ్రామ్‌లో తనను ఓడించిన సువేందు అధికారిపైనే మమత మళ్లీ పోటీకి దిగారు. అయితే ఈసారి వారిద్దరూ భవానీపుర్‌లో తలపడుతున్నారు. నందిగ్రామ్‌లో పవిత్ర కర్‌కు టికెట్టు ఇచ్చారు. అక్కడ సువేందు అధికారే పోటీ చేస్తున్నారు. టికెట్లు దక్కిన వారిలో యువ నేతలు, వృత్తి నిపుణులు, ప్రముఖులు ఉన్నారు. అయితే ఈసారి సెలబ్రిటీల కంటే బలమైన అభ్యర్థులకే పార్టీ ప్రాధాన్యమిచ్చింది. రాజ్‌గంజ్ నుంచి ఒలింపియన్, ఆసియా క్రీడల బంగారు పతక విజేత స్వప్న బర్మన్, తుఫాన్‌గంజ్ నుంచి మాజీ క్రికెటర్ శివ్ శంకర్ పాల్ బరిలో నిలిచారు. 291 మంది అభ్యర్థుల్లో 239 మంది పురుషులు (82శాతం), 52 మంది మహిళలు (18శాతం). 149 మంది జనరల్, ఓబీసీ వర్గాలకు చెందినవారు. 78 మంది ఎస్సీలు, 17 మంది ఎస్టీలున్నారు. 11 అన్‌రిజర్వుడ్ సీట్లలో ఎస్సీలను మమత బరిలో దించారు.

**భాజపా చెప్పినట్లు ఆడుతున్న ఈసీ..:** భాజపా ఆదేశాలతో అసెంబ్లీ ఎన్నికల ముందు సీనియర్ అధికారులను బదిలీ చేస్తున్న ఎన్నికల సంఘం (ఈసీ) కమలం పార్టీ చెప్పినట్లల్లా ఆడుతోందని మమతా బెనర్జీ విమర్శించారు. రాష్ట్రంలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే భాజపా, ఈసీ బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కీలక స్థానాల్లో ఉన్న అధికారులను రంజాన్ పండగకు ముందు మార్చడం వెనుక ఉద్దేశమేమిటని నిలదీశారు. ఎన్నికల ముందు అల్లర్లు సృష్టించే ప్రణాళికలు ఏమైనా ఉన్నాయా.. అని ప్రశ్నించారు. ఏయే అధికారులను బదిలీ చేయాలన్న జాబితా భాజపా కార్యాలయం సిద్ధం చేస్తే, ఆ నిర్ణయాన్ని ఈసీ అమలు చేస్తోందని ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రక్రియలో భాజపాకు సహకరించేందుకు.. వారికి అనుకూలంగా డబ్బు, ఆయుధాల చేరవేతకు బయటి రాష్ట్రాల నుంచి కొంత మంది అధికారులను దిగుమతి చేస్తున్నారని ఆరోపించారు. ఇంతకంటే భాజపా కోసం నేరుగా ప్రచారం చేయడం మేలని ఈసీని తప్పుబట్టారు.

# ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి..

ఆయన విడివిడిగా భేటీ అయ్యారు. ఖర్గేతో దాదాపు గంటపాటు జరిగిన సమావేశంలో రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రతిపక్షాల తీరు వంటి అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ చీఫ్ విప్ పదవుల నియామకాలపై సీఎం అధిష్ఠానంతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. పార్టీ అభ్యర్థులుగా బరిలోకి దిగిన వేం నరేందర్ రెడ్డి, అభిషేక్ మను సింఘ్వీలు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంపై మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్ హర్షం వ్యక్తం చేశారు. ఎలాంటి విమర్శలకు తావివ్వకుండా రెండు స్థానాలను గెలుచుకోవడం పట్ల ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌లను వారు అభినందించారు. అనంతరం నూతన రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని వెంటబెట్టుకుని రేవంత్ రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్.. ఖర్గేను మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వ్యూహాత్మకంగా వ్యవహరించాలని గతంలో జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్.. కేంద్ర మంత్రులతో పాటు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో కూడా సమావేశమయ్యే అవకాశం ఉంది. మరోవైపు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సైతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. రాహుల్ గాంధీ అధ్యక్షతన ఇవాళ జరగనున్న ఆదివాసీ కాంగ్రెస్ కౌన్సిల్ సమావేశంలో ఆమె పాల్గొననున్నారు. తన పర్యటన ముగించుకుని సీఎం రేవంత్ రెడ్డి నేరుగా హైదరాబాద్ చేరుకుని అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## దేవెగౌడపై ఖర్గే వ్యాఖ్యలు..

# మోదీ నవ్వులు

54ఏళ్లుగా పరిచయం. వారితో కలిసి పనిచేశాను. కానీ, ఏం జరిగిందో తెలియదు కానీ, మాతో కలిసి పనిచేసి.. చివరకు కేంద్రంలోని అధికార పార్టీతో చేతులు కలిపారు” అని ఖర్గే పేర్కొన్నారు. ఈ క్రమంలో తమతో ‘డేటింగ్’ చేసి వారిని ‘పెళ్లి’ చేసుకున్నారనే పదాలు వాడడంతో సభలు నవ్వులు విరిశాయి. 1996 లోక్‌సభ ఎన్నికల తర్వాత యునైటెడ్ ఫ్రంట్ ఏర్పడగా.. దేవెగౌడ కొంతకాలం ప్రధానమంత్రిగా పనిచేశారు. ఆ కూటమికి కాంగ్రెస్ బయటనుంచి మద్దతు ఇచ్చింది. 2018 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో సమయంలోనూ జేడీఎస్, కాంగ్రెస్‌లు కలిసి పోటీచేశాయి. ఆ తర్వాత ఎన్డీయేతో పొత్తుపెట్టుకున్న జేడీఎస్.. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంలో కొనసాగుతోంది. ఈ పరిణామాలను ప్రస్తావిస్తూ ఖర్గే వ్యాఖ్యలు చేశారు.

**రాజకీయాల్లో పూర్తి విరామం ఉండదు..:** ఏప్రిల్, జులై మధ్యకాలంలో 59 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ సభలో ప్రసంగిస్తూ.. వారి సేవలను కొనియాడారు. పార్లమెంట్‌ను ఓపెన్ యూనివర్సిటీగా అభివర్ణించిన మోదీ.. రాజకీయాల్లో పూర్తి విరామం అనేది ఉండదన్నారు. సభలో లేనప్పటికీ సామాజిక జీవితంలో చురుకుగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హెచ్‌డీ దేవెగౌడ, మల్లికార్జున ఖర్గే, ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్ సేవలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. వారు తమ సగం జీవితం పార్లమెంటరీ కార్యకలాపాల్లో గడిపారని ప్రశంసించారు.

## పదో తరగతి పరీక్షా కేంద్రాల తనిఖీ

**భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన గోపాలపట్నం సీఐ.సన్యాసినాయుడు**






**గోపాలపట్నం, సిటిజన్ టైమ్స్, మార్చి 18**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధవారం జరుగుతున్న పదో తరగతి వార్షిక పరీక్షలను గోపాలపట్నం సీఐ ఎల్. సన్యాసినాయుడు సందర్శించారు. పరీక్షా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు.కట్టుదిట్టమైన బందోబస్తు పరీక్షా కేంద్రంలోని బాలురు, బాలికల విభాగాలను సీఐ క్షుణ్ణంగా పరిశీలించారు. గదుల వారీగా తిరుగుతూ విద్యార్థులకు కల్పిస్తున్న వసతులపై ఆరా తీశారు. పరీక్షా కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం నిఘా ఉంచాలని అక్కడి పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరీక్షలు పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పాఠశాల సిబ్బంది, ఇన్విజిలేటర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి సీఐ తెలిపారు.

## దివ్యాంగ చిన్నారులతో జిల్లా కలెక్టర్ ఆత్మీయ విందు

**కలిసి భోజనం చేస్తూ ముచ్చటించిన కలెక్టర్, చిన్నారుల ప్రతిభకు ప్రశంసలు**





**విశాఖపట్నం,సిటిజన్ టైమ్స్, మార్చి 18**

జిల్లాలోని వివిధ వసతి గృహాలకు చెందిన దివ్యాంగ చిన్నారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆత్మీయ విందు నిర్వహించారు. దివ్యాంగ శక్తి పథకం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఈ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిన్నారులతో కలిసి భోజనం చేస్తూ వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని, చదువు, ఆరోగ్యం, భవిష్యత్ లక్ష్యాల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ విందులో సాగర్ నగర్ అంధుల ఆశ్రమ పాఠశాలకు చెందిన అంధ విద్యార్థులు, పెదజాలారిపేట బీసీ వసతి గృహానికి చెందిన మూగ, చెవిటి విద్యార్థులు పాల్గొన్నారు. వారికి వివిధ రకాల వంటకాలతో భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల చిన్నారులు గీతాలాపన చేసి అందరినీ ఆకట్టుకున్నారు. వారి ప్రతిభకు ముగ్ధులైన కలెక్టర్, ఇతర అధికారులు కరతాళధ్వనులతో అభినందించారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కె. కవిత, వసతి గృహాల నిర్వాహకులు, కలెక్టరేట్ ఏవో బీవీ రాణి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అట్టహాసంగా దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం

## ఆర్టీసీ డిపో వద్ద నుంచి ఆయా నియోజకవర్గాలకు బయలుదేరిన ఉచిత బస్సులు

## పాల్గొన్న జిల్లా కలెక్టర్, పీవీఎన్ మాధవ్, వెలగపూడి, విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ






**విశాఖపట్టణం, మార్చి 18**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "దివ్యాంగ శక్తి" పథకం విశాఖపట్నంలోని మద్దిలపాలెం ఆర్టీసీ డిపో వద్ద బుధవారం అట్టహాసంగా ప్రారంభమైంది. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, ఎన్టీర్ వైద్య సేవాట్రస్టు కార్పొరేషన్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పాల్గొని జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. అక్కడ నుంచి దివ్యాంగ ప్రయాణికులతో బస్సులు ఆయా నియోజకర్గాలకు బయలుదేరి వెళ్లాయి. దివ్యాంగులతో పాటు ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ కొంత దూరం ప్రయాణం సాగించారు. ముందుగా మద్దిలపాలెం డీపో వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, కలెక్టర్ చేతుల మీదుగా మ్యాపులు విడుదల చేయడంతో పాటు, సదరం సర్టిఫికెట్, ఆర్టీసీ యాప్ ద్వారా వివరాల నమోదు చేసి పాస్‌లు జారీ చేసే ప్రక్రియను ప్రారంభించారు. ట్రిమ్ మిషన్ ద్వారా టికెట్ల జారీ ప్రక్రియ ప్రారంభమైంది. తొలిగా తూర్పు నియోజకవర్గం నుంచి టికెట్ జెనరేట్ కాగా, అనంతరం గాజువాక, ఉత్తర, దక్షిణ నియోజకవర్గాల ప్రయాణికులకు టికెట్లు జారీ చేసి అందజేశారు. అనంతరం వారంతా లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడారు.కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు కార్పొరేషన్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కె. కవిత ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

### మ్యానిఫెస్టోలో లేనప్పటికీ దివ్యాంగుల కోసం కొత్త పథకం - పీవీఎన్ మాధవ్‌లి




భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని, మ్యానిఫెస్టోలో లేనప్పటికీ ఇప్పుడు దివ్యాంగుల కోసం సరికొత్త పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు. మహిళల కోసం స్త్రీ శక్తి, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం తర్వాత ఇప్పుడు దివ్యాంగుల కోసం ప్రత్యేక పథకం ప్రవేశపెట్టామని గుర్తు చేశారు. ప్రజల సంతోషమే అభివృద్ధికి, సంక్షేమానికి నిదర్శమని పేర్కొన్నారు. పేదల మోములో చిరునవ్వే లక్ష్యంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. స్త్రీశక్తి, దివ్యాంగ శక్తి పథకాల అమల్లో కీలకపాత్ర పోషిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఈ సందర్భంగా మాధవ్ భరోసా ఇచ్చారు.




ఏఏతూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ స్త్రీ శక్తి అమలులో విశాఖపట్నం మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు. గతంలో ఎన్టీఆర్ విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యాలు అందించినట్లు, నేడు ప్రభుత్వం దివ్యాంగులకు కూడా అదే దిశగా అడుగులు వేస్తోందన్నారు. ఇప్పటికే అమలవుతున్న "స్త్రీ శక్తి" పథకం ద్వారా జిల్లాలో సుమారు 4.5 లక్షల మహిళలు లబ్ధి పొందుతున్న నేపథ్యంలో, అదే తరహాలో దివ్యాంగులకు సౌకర్యాలు లబ్ధి చేకూర్చే లక్ష్యంతో ఈ కొత్త పథకాన్ని ప్రారంభించామన్నారు. దానితో సమానంగా దివ్యాంగ శక్తి విజయవంతం అవుతుందని విశ్వసిస్తున్నానని ఎమ్మెల్యే ఉద్ఘాటించారు.




వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించి కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. నేడు దివ్యాంగ శక్తి పథకం ప్రవేశపెట్టడం శుభపరిణామని, ఈ పథకం ద్వారా దివ్యాంగులకు భరోసా, ఉపశమనం లభిస్తుందని అన్నారు.

### స్త్రీ శక్తితో మహిళలకు, దివ్యాంగ శక్తితో దివ్యాంగులకు ఆర్థిక భరోసా - జిల్లా కలెక్టర్




జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు, దివ్యాంగ శక్తితో దివ్యాంగులకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని, వారి రోజువారీ కార్యకలాపాల్లో ఆర్థిక భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. స్వేచ్ఛగా ప్రయాణాలు సాగించవచ్చని, ఆర్థిక కార్యకాలపాలను నిర్వహించుకోవచ్చని సూచించారు. దివ్యాంగులకు గతంలో కొన్ని బస్సుల్లోనే 50 శాతం రాయితీ వర్తించేదని, ఇప్పుడు సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ సర్వీసుల్లో ఉచితంగా ప్రయాణివచ్చని పేర్కొన్నారు. ఇంటర్ స్టేట్ సర్వీసుల్లో 50 శాతం రాయితీ ఉంటుందన్నారు. 40 శాతం లేదా అంతకంటే ఎక్కు వైకల్యం కలిగిన 21 కేటగిరీల వారికి ఈ పథకం వర్తిస్తుందని చెప్పారు. 100 శాతం అంధత్వం, 69 లోపు ఐక్యూ ఉన్న మానసిక వికలాంగులకు ఎస్కార్టును అనుమతిస్తారని, ఎస్కార్టుకు 50 శాతం రాయితీ ఉంటుదని కలెక్టర్ స్పష్టం చేశారు. దివ్యాంగులు సదరం సర్టిఫికేట్, ఆర్టీసీ జారీ చేసిన బస్సు పాసులను చూపించి ఉచిత టికెట్ పొందవచ్చన్నారు. జిల్లాలో మొత్తం 720 బస్సులు ఉంటే.. వాటిలో స్త్రీ శక్తి, దివ్యాంగ శక్తి పథకాల కోసం 580 బస్సులను కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ పథకం దివ్యాంగులకు కొత్త స్వాతంత్ర్యాన్ని అందిస్తుందని, విజయవంతంగా అమలు చేయడానికి అందరి సహకారం అవసరమని ఆయన కోరారు.




ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటికే అనేక మంది మహిళలు లబ్ధి పొందారని, ఇప్పుడు దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం అభినందనీయమని తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా నిలుస్తుందనడానికి ఈ పథకమే నిదర్శమని పేర్కొన్నారు.

# ఆలయంలో గోల్డ్ బ్రాస్లెట్ మిస్సింగ్

## సీసీ కెమెరా ఫుటేజ్ సహాయంతో రికవరీ చేసిన ద్వారకాతిరుమల పోలీసులు

## భీమడోలు ఇన్‌స్పెక్టర్ శ్రీకృష్ణ పర్యవేక్షణలో...-ద్వారకా తిరుమల ఎస్ఐ సుధీర్ - టీమ్ రంగంలోకి..

**ద్వారక తిరుమల, సిటిజన్ టైమ్స్, మార్చి 18**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల ఆలయంలో భక్తురాలు పోగొట్టుకున్న విలువైన బంగారు బ్రాస్లెట్‌ను పోలీసులు కేవలం గంటల వ్యవధిలోనే సిసిటీవీ ఫుటేజ్‌తో గుర్తించి రికవర్ చేశారు. తాళ్లపూడి గ్రామానికి చెందిన కందుల మంగాదేవి తన భర్త చంద్రశేఖర్‌తో కలిసి నేడు స్వామివారి దర్శనం కోసం వచ్చిన సమయంలో 7 గ్రాముల బ్రాస్లెట్ ఆలయ ప్రాంగణంలో జారిపోయింది. భీమడోలు ఇన్‌స్పెక్టర్ శ్రీకృష్ణ పర్యవేక్షణలో ద్వారకా తిరుమల ఎస్ఐ సుధీర్ మరియు సిబ్బంది తక్షణం రంగంలోకి దిగి కమాండ్ కంట్రోల్ రూమ్‌లోని సీసీ కెమెరాలను పరిశీలించారు. సాంకేతిక పరిజ్ఞానంతో బ్రాస్లెట్ ఎక్కడ పడిపోయిందో, ఎవరు స్వాధీనం చేసుకున్నారో గుర్తించి వెంటనే పట్టుకుని బాధితులకు అప్పగించారు. ఈ సంఘటన పోలీసుల



అప్రమత్తతకు అద్దం పడింది. ఈ సందర్భంగా పోలీసులు భక్తులకు సలహాలు జారీ చేశారు. రద్దీగా ఉండే పుణ్యక్షేత్రాల్లో నగలు, పర్సులు, విలువైన వస్తువులపై అప్రమత్తత పాటించాలి. ఏదైనా వస్తువు పోగొట్టుకుంటే లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే ఆలయ పోలీసులకు లేదా సహాయ కేంద్రానికి వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. సీసీ కెమెరాలు నేర నిర్మూలనలో మూడవ కంటిలా పనిచేస్తాయని హైలైట్ చేశారు. మంగాదేవి కుటుంబం పోలీసులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. భక్తులకు భరోసా కల్పించిన ద్వారకా తిరుమల పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు. ఇలాంటి సంఘటనలు భక్తుల విశ్వాసాన్ని పెంచుతూ, పోలీసు-సమాజ సంబంధాలను మరింత బలోపేతం చేస్తాయి.

# మన జీవవైవిధ్యాన్ని మనమే పరిశీలించి కాపాడుకోవాలి

### ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలి - ప్రకృతి లో ఒక రోజు కార్యశాల అవశరం

### - ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం అవసరం - జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ





**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మార్చి 18:**

ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం కోరారు. విజయనగరం జిల్లా లక్కవరపుకోట మండలం గొల్జాం ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు జి సుదర్శనం అధ్యక్షతన ఎపి నేషనల్ గ్రీన్ కార్ప్స్ నేతృత్వంలో ప్రకృతి లో ఒక రోజు కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రకృతి లో ఒక రోజు కార్యశాలలో పాల్గొనడం అవశరం అన్నారు. మన జీవవైవిధ్యాన్ని మనమే పరిశీలించి కాపాడుకోవాలి అని కోరారు. ప్రస్తుతం శీతోష్ణస్థితి వేడెక్కడం వల్ల కలిగే నష్టం అధిగమించడానికి ప్రతి విద్యార్థి పది మొక్కలు నాటి పెంచడం అవసరం అన్నారు. తులసి నేచరల్స్ ప్రతినిధి సత్యన్నారాయణ మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం అవసరం అని వివరించారు. రసాయన క్రిమి సంహారకాలు, రసాయన ఎరువులు, రసాయన కలుపు తీత మందులు వినియోగించడం వల్ల భూమి, నీరు విషమయమై సమస్త జీవరాశికీ నష్టం ఏర్పడుతుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తులసి నేచరల్స్ తూర్పాటి సత్యన్నారాయణ, మేంగోమేన్ అప్పాజీ లో నేతృత్వంలో మొక్కలు నాటారు. జెవి రత్నం నేతృత్వంలో పిచ్చుకల గూళ్ళు, నీటి పాత్రలు, పక్షులకు ఆహారం కోసం పాత్రలు తయారు చేయడం నేర్పించారు. ఎపి ఎన్ జి సి విజయనగరం జిల్లా సమన్వయకర్త బి వేణు ఉన్నత పాఠశాల వెనుక భాగంలో ఉన్న తోటలో వృక్షాలు, మొక్కలు, జీవజాతులు (ఫ్లోరా, ఫానా ) పరిశీలించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ జి శ్రీనివాసరావు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా మ్యాపింగ్‌లో అప్రమత్తంగా వ్యవహరించాలి

**అధికారులు, బీఎల్వోలకు జిల్లా కలెక్టర్**

**ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచన**



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మార్చి 18**

ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు, బూత్ లెవల్ అధికారులకు (బీఎల్వోలు) జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచించారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో పని చేస్తున్న అధికారులు, బీఎల్వోలకు గురుజాడ కళాక్షేత్రంలో బుధవారం ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు. ఉదయం నాలుగు నియోజకవర్గాల వారికి, మధ్యాహ్నం మూడు నియోజకవర్గాల వారికి విడివిడిగా శిక్షణ ఇచ్చారు. రెండు సెషన్లలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత ఓటర్ల జాబితాను 2002 ఓటర్ల జాబితాతో సరిపోల్చి ఖచ్చితమైన మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. ప్రతి ఓటరు వివరాలను సమగ్రంగా పరిశీలించి, ఎటువంటి డూప్లికేట్లు, లోపాలు లేకుండా డేటాను సరిచూడాలన్నారు. మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితత్వంతో కొనసాగాలని, ప్రతి దశలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల జాబితా అత్యంత ప్రాధాన్యత కలిగినదని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీలు, ఎలక్షన్ సెల్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలి

**జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన**

**కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మార్చి 18**

ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం ఆనందంతో జీవించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆకాంక్షించారు. శ్రీ పరాభవ నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆయన జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని, ఆర్థికంగా ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలన్నారు. జిల్లా పారిశ్రామికంగా, సామాజికంగా మరింత పురోగతి సాధించాలని, స్వర్ణాంధ్ర ఏ 2047 సాధనలో ముందంజలో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం నిర్వహించనున్న జిల్లా స్థాయి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో ఈ వేడుకలు ఘనంగా జరగనున్నాయని పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరూ ఉగాది వేడుకల్లో పాల్గొని కొత్త సంవత్సరాన్ని ఆనందంగా ఆహ్వానించాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.

## ఉద్యోగుల శారీరక, మానసిక ఆరోగ్యానికి క్రీడలు దోహదం

**ఎక్సైజ్ శాఖ ముగింపు కార్యక్రమంలో**

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మార్చి 18**

ఉద్యోగుల్లో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. కొమ్మాది స్పోర్ట్స్ మైదానంలో నిర్వహించిన ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఎక్సైజ్ ఉద్యోగుల క్రీడల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడల్లో ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. ఎక్సైజ్ ఉద్యోగుల గౌరవ వందనాన్ని కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల ద్వారా ఉద్యోగుల్లో ఐకమత్యం పెరుగుతుందని, పరస్పర సహకారం బలపడుతుందన్నారు. కలిసి క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉండటానికి సహకరిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన ఉద్యోగులు మెరుగైన ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీరామచంద్రమూర్తి, అసిస్టెంట్ కమిషనర్ మహేష్ కుమార్, విశాఖపట్నం ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్. ప్రసాద్, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ గౌరీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## పొన్నాడలో ఘనంగా నూకాలమ్మ తల్లి జాతర....





**పిఠాపురం :యు. కొత్తపల్లి, మార్చి 18**

కాకినాడ జిల్లా, పిఠాపురం నియోజకవర్గం, యు. కొత్తపల్లి మండలం, పొన్నాడ గ్రామంలో వేంచేసియున్న నూకాలమ్మ అమ్మ వారి జాతర కార్యక్రమం బుధవారం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ జాతర సందర్భంగా మండలం లోని ప్రజలు ముఖ్యంగా మహిళలు అమ్మ వారికి నైవేద్యం, సారే, చీరలు సమర్పించి భక్తి శ్రద్దలుతో మ్రొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమం లో గరగనృత్యాలు, కోల సంబరాలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. ఈ కార్యక్రమం లో ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు పాకలపాటి సూర్యనారాయణ, పాకలపాటి సత్యనారాయణ, పాకలపాటి నాని, కంకణాల సుబ్బలక్ష్మి, పిల్లి నూకరత్నం,మండలం లోని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మ వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## పోలవరం ఆర్ - ఆర్ నిర్వాసితులకు రూ.250 కోట్లు విడుదల...



**మంగళగిరి:( సిటిజన్ టైమ్స్): మార్చి:18**

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పోలవరం ప్రాజెక్ట్ ఆర్ ఢ ఆర్ (పునరావాసం మరియు భూసేకరణ) నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.250 కోట్లు నిధులు విడుదల చేయడం అభినందనీయమని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. బుధవారం మంగళగిరిలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పోలవరం ఆర్ ఢ ఆర్ నిర్వాసితులకు రూ.250 కోట్ల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొని నిర్వాసితుల పట్ల ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం నిర్వాసితులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ, వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించిన పునరావాస కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. నిర్వాసితుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యతగా తీసుకొని, వారికి అవసరమైన సదుపాయాలు, ఆర్థిక సహాయం సమయానికి అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ నిధుల విడుదలతో నిర్వాసితులకు పెద్ద ఎత్తున ఉపశమనం లభిస్తుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఎమ్మెల్యే మిరియాల శిరీష, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం, వీవీపాట్స్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలి



**కాకినాడ బ్యూరో ఇంచార్జ్ సిటిజన్ టైమ్స్ మార్చి 18**

ఈవీఎం, వీవీపాట్స్ అపూర్వ భరత్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) లకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలి. జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఈవీఎం గోదామును రెవిన్యూ, ఎన్నికలు అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు, జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ పరిశీలించారు. ఈవీఎం గోదాములో నియోజకవర్గాల వారీగా ద్రపరిచిన ఈవీఎం బాక్సులను పరిశీలించారు. అధికారులతో మాట్లాడి ఈవీఎంలు, వీవీ పాట్స్ భద్రతకు చేపడుతున్న వివరాలను తనిఖీ చేసి వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని రెవెన్యూ, ఎన్నికల, అగ్ని మాపక శాఖల అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎంల గోదామును పరిశీలించి నివేదిక పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గోదామును పరిశీలించడం జరుగుతుందని జేసీ వెల్లడించారు. ఈ పరిశీలనలో జిల్లా జాయింట్ కలెక్టర్ వెంట కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ.జితేంద్ర, రాజకీయ పార్టీల ప్రతినిధులు టీవీ.సాంచి(ఆప్), ఎస్.అప్పారావు సీహెచ్.రమేష్ బాబు(భాజపా), (బీఎస్పీ), పీ. శ్రీను(కాంగ్రెస్), ఎం.లోవరాజు (తెదేపా), ఆర్.వెంకటేశ్వరరావు (వైఎస్సార్సీపీ), పలివెల వీరబాబు( సీపీఎం), ఎ. సత్యకుమార్ (జనసేన) ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పిఠాపురంలో ఉగాది మహా సభ

### విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం, పిఠాపురం నూతన ఆశ్రమ ప్రాంగణం లో పీఠాధిపతి డా. ఉమర్ అలీషా స్వామి వారిచే జ్యోతి ప్రజ్వలన.....

**పిఠాపురం, సిటిజన్ టైమ్స్, మార్చి18**

కాకినాడ జిల్లా, పిఠాపురం నియోజకవర్గం, పిఠాపురం పట్టణంలో నేడు శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా అధ్యక్షతన, గురువారం ఉదయం 9 గంటలకు తెలుగు నూతన సంవత్సర ఉగాది మహా సభ ను, పీఠాధిపతి డా.ఉమర్ అలీషా స్వామి వారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తారని,సంగీత విభావరి కార్యక్రమం ద్వారా ఆస్థాన సంగీత కళాకారులచే కీర్తనలు ఆలపించ బడునని,తాత్విక బాల వికాస్ బాల, బాలికలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు చేస్తారని. ఈ మహా సభ కు సుమారు 5 వేల మంది సభ్యులు, భక్తులు హాజరుకావచ్చని, సభ కు వచ్చిన వేలాది మందికి ఉగాది పచ్చడి పంపిణీ చేయబడునని,మరియు అష్టావదాని యర్రంశెట్టి ఉమా మహేశ్వరరావు చే పంచాంగ శ్రవణం నిర్వహించబడునని,సభ కు వచ్చిన వేలాది మంది భక్తులకు ఉచిత భోజన సౌకర్యం కల్పించ బడునని, ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించ బడునని,మహా మంత్రం పొంది సమాజంలో సుఖంగా, శాంతిగా, తృప్తిగా జీవించాలని, కోరిక కల్గిన వారికి పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా స్వామి మహా మంత్రోపదేశం చేస్తారని,దివ్య హారతి తో మహా సభ ముగించ బడునని, తెలుగు నూతన సంవత్సర ఉగాది మహా సభలో యావన్మంది భక్తులు పాల్గొని, స్వామి వారి దివ్యమైన ఆశీస్సులు పొందవలసినదిగా పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, తెలియజేశారు.




# మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**లింగపాలెం (సిటిజన్ టైమ్స్) మార్చి 18**

లింగపాలెం మండలం కె. గోకవరం జిల్లా పరిషత్ పాఠశాల లో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం అమలు తీరును పరిశీలించిన శాసనసభ్యులు సొంగా. రోషన్ కుమార్. అనంతరం విద్యార్థులకు ఆయనే స్వయంగా భోజనం వడ్డించి, విద్యార్థినీ విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల బోధన, మధ్యాహ్నం భోజన మెనూ అమల గురించి ఆరా తీశారు. సంబంధిత విద్య అధికారులతో, ఉపాధ్యాయులతో సమావేశమై పలు సూచనలు చేయడం జరిగింది. కార్యక్రమంలో కూటమినాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# జిల్లాలో గ్యాస్ కొరత లేదు

**అందుబాటులో 18,326 డొమెస్టిక్ సిలిండర్లు (14.2), 546 కమర్షియల్ సిలిండర్లు డి ఎస్ ఓ. ఆర్ ఎస్ ఎస్ సత్యనారాయణ రాజు**

**కాకినాడ బ్యూరో ఇంచార్జ్ సిట్ జన్ టైమ్స్ మార్చి 18**

గ్యాస్ సరఫరాపై కొన్ని సామాజిక మాధ్యమాల్లో వదంతులు వస్తున్నాయి. ప్రజలు ఆందోళన చెందవద్దు. జిల్లాలో 45 గ్యాస్ ఏజెన్సీలకు ప్రత్యేక అధికారులు, మండల స్థాయి పర్యవేక్షణాధికారులు నియమించాం.

**- ముఖ్యమైన వివరాలు:**

గ్యాస్ సరఫరా సాధారణంగా కొనసాగుతోంది. పట్టణాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల తర్వాత మాత్రమే బుకింగ్ చేయాలి. బుక్ చేసిన 5-7 రోజుల్లో డెలివరీ. గృహ అవసరాలు, సంక్షేమ వసతి గృహాలు, అత్యవసర సేవలకు సరఫరా కొనసాగుతుంది. అవసరానికి మించి సిలిండర్లు నిల్వ చేయరాదు. గృహ సిలిండర్లు (14.2 ఖస్త్ర) వాణిజ్య అవసరాల కోసం వినియోగిస్తే చర్యలు

**చర్యలు:** జిల్లా, డివిజనల్ స్థాయిల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు, అసత్య ప్రచారాలపై కఠిన చర్యలు - నిత్యావసరాల చట్టం 1955 ప్రకారం చర్యలు ప్రజలు అపోహలను నమ్మకుండా అధికారిక సమాచారం విశ్వసించాలన్నారు. గ్యాస్ కొరత లేదు, సరఫరా కొనసాగుతోందన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది.



**చింతలపూడి (సిటిజన్ టైమ్స్) మార్చి 18**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మత్స్యశాఖ ఆధ్వర్యంలో 2025--26 ఆర్థిక సంవత్సరానికి గాను, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా ఎం ఐ చెరువుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమం కింద సుమారు రూ. బి4.3 లక్షల విలువైన నాణ్యమైన చేప పిల్లలను చెరువుల్లో విడుదల చేయడం జరిగింది. చింతలపూడి మండలం పరిధిలోని 6చెరువుల్లో 2.40 లక్షల చేప పిల్లలు, చింతలపూడి శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అంతర్గత మత్స్య ఉత్పత్తిని పెంచడం స్థిరమైన మత్స్యకార పద్ధతులను ప్రోత్సహించడం, స్థానిక మత్స్యకారుల ఆదాయాన్ని పెంపొందించడం, ప్రజలకు తాజా చేపల లభ్యత ద్వారా పోషక భద్రతను కల్పించడం జరుగుతుందని అని శాసన సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక చింతలపూడి కూటమి నాయకులు, రెవెన్యూ శాఖ అధికారులు,జిల్లా మత్స్యశాఖ అధికారి రాజ్ కుమార్ ,మత్స్యకార సహకార సంఘ జిల్లా అధ్యక్షులు మహిళా వసంతరావు, ఉపాధ్యక్షులు బాలాజీ మరియు శాఖా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజన్ ఉన్న నాయకుడితోనే వినూత్న పథకాలు

**భట్నవిల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు**



**అమలాపురం సిటిజన్ టైమ్స్ మార్చి 18**

మండలం లోని భట్నవిల్లి గ్రామంలో పి4 ఆధ్వర్యంలో, అమలాపురం సాయి విశ్వాస్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, అత్యాధునిక వైద్య సేవలను సామాన్యులకు సైతం చేరువ చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (పీ-4) విధానాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రభుత్వంతో పాటు ప్రైవేటు సంస్థలు, ప్రజలు భాగస్వాములై ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో వైద్య రంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. సాయి విశ్వాస్ హాస్పిటల్ నిపుణులైన వైద్యులతో భట్నవిల్లి గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు, మందుల పంపిణీ చేయడం సంతోషకరం అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు, పేదలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు.భవిష్యత్తులో నియోజకవర్గవ్యాప్తంగా మరిన్ని వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి విశ్వాస్ హాస్పిటల్ వైద్య బృందం, పి 4 ప్రతినిధులు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు,ఏఎంసి చైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి ,బీజేపీ నాయకులు యాళ్ల దొరబాబు కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిఠాపురంలో దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం...





**పిఠాపురం:సిటిజన్ టైమ్స్,, మార్చి 18**

కాకినాడ జిల్లా, పిఠాపురం నియోజకవర్గం, పిఠాపురం పట్టణం, దివ్యాంగుల పురోగతికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నారని, కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు తెలిపారు. బుధవారం పిఠాపురం ఆర్టీసీ కాంప్లెక్స్ లో జరిగిన దివ్యాంగ శక్తి పథకం ప్రారంభోత్సవంలో పిఠాపురం ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు డీసీసీబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు,మాజీ శాసన సభ్యులు పెండెం దొరబాబు,ఓదురి కిషోర్, కలిసి దివ్యాంగ శక్తి పథకం ద్వారా ఏర్పాటు చేసిన రెండు బస్సులు ప్రారంభించారు.ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, దానిలో భాగంగానే దివ్యాంగులకు అంతర్జాతీయ దినోత్సవం నాడు ఇచ్చిన మాట ప్రకారం నేడు ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణించే పథకాన్ని నేడు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గం లో సుమారు 5000 నుండి 6000 మంది వరకు దివ్యాంగులు ఈ పథకానికి అర్హులుగా ఉన్నారని, పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గం నుండి శాసనసభకు ఎన్నికైన నుండి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు అంకురార్పణ చేయడం జరిగిందని, తద్వారా పిఠాపురం నియోజకవర్గం రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గం గా పేరు పొందుతుందని తెలియజేశారు, కాకినాడ జిల్లాలో 150 ఉచిత బస్సులు దివ్యాంగుల కొరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించు చేసుకోవాలని తెలియజేశారు, 40 శాతం వైకల్యం కలిగిన దివ్యాంగులు ఈ పథకానికి అర్హులని,దివ్యాంగులు వెంట వచ్చే సహాయకులకు చార్జీల్లో 50% రాయితీ సైతం కలిపించడం జరిగిందన్నారు.స్త్రీ శక్తి పథకానికి ఉన్న నిబంధనలే దివ్యాంగ శక్తి పథకానికి వర్తిస్తాయని తెలిపారు. ఆర్టీసీలో సిటీ, ఆర్డినరీ, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సుల్లో దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా దివ్యాంగ శక్తి పథకాన్ని కండక్టర్ ద్వారా టికెట్ అందజేసి దివ్యాంగులతో కలిసి ఆర్టీసీ బస్సులో పిఠాపురం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి జగ్గయ్య చెరువు జేజీఆర్ హాస్పిటల్ వరకు బస్సులో ప్రయాణించి, అనంతరం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలకు అనుగుణంగా జె. జి. ఆర్. ఆసుపత్రి హాస్పిటల్ అధినేత జోగా వెంకటరమణ సహకారంతో, దివ్యాంగులకు మధ్యాహ్న భోజనం అందజేశారు.ఆ బస్సులో దివ్యాంగులతో మాట్లాడి,ముచ్చటించి, వాళ్ళ అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చల్లా లక్ష్మి, రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ కంచర్ల భవనశంకర్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దానం లాజర్ బాబు, పిఠాపురం పట్టణ అధ్యక్షురాలు డాక్టర్ చిక్కాల వరలక్ష్మి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యవేణి, ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ బోజ్జ కుమార్, జనసేన నాయకులు కొత్తేమ్ సుందర్, బొజ్జ లోవరాజు, మర్నీడి రంగబాబు పిఠాపురం ఎండిఓ స్వప్న,ఏపీడి వసంత మాధవి,కూటమి నాయకులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపిన 'దివ్యాంగ శక్తి' పథకం

**అమలాపురంలో ప్రారంభించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు**



**అమలాపురం, సిటిజన్ టైమ్స్ మార్చి 18**

అమలాపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద 'దివ్యాంగ శక్తి' పథకం కింద దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు బుధవారం జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా దివ్యాంగులతో కలిసి ఆయన బస్సులో ప్రయాణించి, వారికి ఉచిత టికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగుల కష్టాలను గుర్తించి, ఉగాది కానుకగా ఈ చారిత్రాత్మక పథకాన్ని అమలు చేయడం వారి మానవీయ కోణానికి నిదర్శనం. గతంలో కేవలం 4 వర్గాలకే పరిమితమైన ఈ సౌకర్యాన్ని ఇప్పుడు 21 వర్గాల దివ్యాంగులకు విస్తరించి, రాష్ట్రవ్యాప్తంగా 12.76 లక్షల మందికి లబ్ధి చేకూరుస్తున్నారని అన్నారు. యువగళం పాదయాత్రలో దివ్యాంగుల కష్టాలను కళ్లారా చూసిన యువనేత నారా లోకేష్ చొరవ, సామాజిక న్యాయం కోసం నిరంతరం తపించే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మద్దతుతోనే ఈ పథకం ఇంత త్వరగా కార్యరూపం దాల్చింది అన్నారు.ఈ ముగ్గురు నేతల కలయికతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం పేదల పక్షపాతి అని మరోసారి నిరూపించుకుంది. పథకం ముఖ్యాంశాలు 100% ఉచితం అని తెలిపారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం అని అన్నారు. దివ్యాంగుల వెంట వచ్చే అటెండెంట్లకు టికెట్ ధరలో 50 శాతం రాయితీ ఉంటుందని పేర్కొన్నారు. కోనసీమ జిల్లాలో 194 బస్సుల్లో ఈ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. గతంలో ఉన్న పాసులే ఈ ఉచిత ప్రయాణానికి చెల్లుబాటు అవుతాయని తెలిపారు. అమలాపురం నియోజకవర్గంలోని దివ్యాంగులందరూ ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఆనందరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.

## దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దేవ...



**మలికిపురం సిటిజన్ టైమ్స్, మార్చి 18**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దివ్యాంగ శక్తి పథకాన్ని రాజోలు శాసన సభ్యులు దేవ వరప్రసాద్ నేడు విశ్వేశ్వరాయపురం క్యాంపు కార్యాలయం నందు ప్రారంభించారు. శాసన సభ్యులు దేవ మాట్లాడుతూ ఉచిత బస్సు సౌకర్యం వలన దివ్యాంగులకు లబ్ది చేకూరుతుందని అన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం నేడు దివ్యాంగ శక్తి పథకం ద్వారా దివ్యాంగులకు ఉచిత ప్రయాణం కల్పించడం శుభపరిణామం అని తెలిపారు. రాజోలు నియోజకవర్గంలో ఉన్న 4వేల మంది దివ్యాంగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, జన చైతన్య దివ్యాంగుల జేఏసీ వారు కూటమి ప్రభుత్వానికి, శాసనసభ్యుల దేవ వరప్రసాద్ కి ధన్యవాదాలు తెలియచేశారు. ఎమ్మెల్యే దేవ పచ్చ జెండా ఊపి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించి, కొద్ది దూరం బస్సులో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ స్పెషల్ ఆఫీసర్ జి.మమ్మీ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.సత్యవతి, కూటమి నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం దివ్యాంగులను పట్టించుకోలేదు

**పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ**





**పి .గన్నవరం సిటిజన్ టైమ్స్ మార్చి 18**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరంలో దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన "దివ్యాంగుల శక్తి" ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గత ప్రభుత్వం దివ్యాంగుల అవసరాలను పట్టించుకోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగుల గౌరవాన్ని పెంచేలా చర్యలు తీసుకుంటోందన్నారు. పెన్షన్‌ను రూ.6000లకు పెంచడంతో పాటు, ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ద్వారా వారి రోజువారీ జీవితానికి ఉపశమనం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం వారికి ప్రత్యేకంగా భోజన సదుపాయం కల్పించి, స్వయంగా వడ్డిస్తూ వారితో కూర్చుని వారి కష్టసుఖాలు తెలుసుకుని భోజనం చేశారు. ఈ చర్యతో దివ్యాంగుల పట్ల ఆయన చూపిన ఆప్యాయత ప్రశంసలు పొందింది. ఓఎన్జిసి వారు అందించిన రెండు వాటర్ ట్యాంకులను ఆయన ప్రారంభించారు. దివ్యాంగుల సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, జనసైనికులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అభివృద్ధి సంస్థలో ఆగని అవినీతి

**అటవీ సంపద దోచుకుంటున్న దళారులు**

**జామాయిల్ కార్పొరేషన్ లో ఆగని అవినీతి**





**దర్భ గూడెం :( సిటిజన్ టైమ్స్ ): మార్చి:18**

జీలుగుమిల్లి మండలం దర్భ గూడెం సెక్షన్ పరిధిలో జామాయిల్ కార్పొరేషన్ అక్రమంగా నరికి దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. మారుజాతి, గానుగ, చెట్లను నరికి పొగాకు బేరన్ లకు అమ్మి సొమ్ము చేసుకుంటున్న దళారులు, అటవీశాఖ అధికారులు స్పందించి విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు రైతులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో డిపిఎంగా పనిచేస్తున్న అధికారిని సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారు. మళ్లీ అదే పనిలో అటవీ సంపదను నాశనం చేసే పనిలో కొంతమంది ఉన్నారని రైతులు డిమాండ్ చేస్తున్నారు. జీవవైవిధ్యం , అడవులను నాశనం చేయడం, పర్యావరణాన్ని కాపాడాలని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్రింది స్థాయి ఉద్యోగులు కూడా ఈ అక్రమ నరికివేతకు సహకరిస్తున్నారని పలువురు డిమాండ్ చేస్తున్నారు. వాళ్ల మీద కూడా ఎంక్వయిరీ చేసి అటవీ సంపదను కాపాడాలని తెలియజేస్తున్నారు. దర్భ గూడెం 2007 బిట్లో అక్రమ మట్టి తోలకాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు. ప్రభుత్వం స్పందించి ఈ యొక్క అటవీ సంపదను కాపాడాలని తెలియజేస్తున్నారు.

## ఉగాది వెలుగుల్లో కొత్త ఆశయాలకు శ్రీకారం

**రాష్ట్ర ప్రజలకు మంత్రి వాసంశెట్టి సుభాష్ ఉగాది శుభాకాంక్షలు**



**రామచంద్రాపురం**
**సిటిజన్ టైమ్స్ మార్చి 18**

శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పర్వదినం తెలుగు సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మహత్తరమైన పండుగ అని ఆయన పేర్కొన్నారు. ఉగాది అనేది కొత్త సంవత్సరానికి నాంది పలికే పర్వదినమేకాక, మన జీవితాల్లో కొత్త ఆశలు, ఆశయాలు, విజయాలకు శ్రీకారం చుట్టే పవిత్రమైన రోజు అని తెలిపారు. ఉగాది పచ్చడి లోని ఆరు రుచులు జీవితం లోని సుఖదుఃఖాలను ప్రతిబింబిస్తాయని, ప్రతి పరిస్థితినీ సమానంగా స్వీకరించి ముందుకు సాగాలని సూచిస్తుందన్నారు. ప్రతి కుటుంబంలో ఆనందాలు నిండాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కృషి, క్రమశిక్షణ, ఐక్యతతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం అలుపెరగని కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ ఉగాది పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షిస్తూ... తెలుగు ప్రజలందరికీ మరోసారి హృదయపూర్వక ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# దివ్యాంగ శక్తి పథకంను ప్రారంభించిన శాసనసభ్యులు.

## దివ్యాంగులతో కలిసి బస్సు ప్రయాణం, భోజనం చేసిన ఎమ్మెల్యే.





**హనుమాన్ జంక్షన్:( సిటిజన్ టైమ్స్ ): మార్చి:18:**

దివ్యాంగుల సాధికారతకు కొత్త శక్తినిచ్చేందుకు దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని ప్రభుత్వ విప్, గన్నవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు. దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ప్రగతి దిశగా పయనించేందుకు ఈ పథకం దోహదం చేస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా శాఖ, కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో దివ్యాంగుల కోసం రూపొందించిన దివ్యాంగ శక్తి పథకాన్ని బుధవారం హనుమాన్ జంక్షన్ బస్ స్టాండ్‌లో ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రారంభించారు. అనంతరం వారితో కలసి బస్సులో ప్రయాణించారు. 40 శాతం అంతకంటే ఎక్కువ వైకల్యం కలిగిన వారు పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ వంటి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేలా ప్రభుత్వం ఈ సౌకర్యం కల్పించింది. బస్సు ప్రయాణం అనంతరం గన్నవరం ఎంపీడీవో కార్యాలయం నందు దివ్యాంగులకు స్వయంగా భోజనం వడ్డించి వారితో కలసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు హామీ తరహాలోనే, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో దివ్యాంగులకు కూడా ఈ సౌకర్యం కల్పించడం సంతోషకరమన్నారు. గన్నవరం నియోజకవర్గంలో దాదాపు 42 వేల మంది మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని వాడుకుంటున్నారని, దీనివల్ల ఆ కుటుంబాలకు సుమారు 11 కోట్ల 37 లక్షల రూపాయల ఆదా అవుతోందని వివరించారు. అలాగే, నియోజకవర్గంలోని దివ్యాంగులకు గతంలోనే 108 ట్రై సైకిల్స్ ఇచ్చామని, రాబోయే రోజుల్లో మిగిలిన వారికి ప్రభుత్వం ద్వారా లేదా తన సొంత నిధులతో ఎలక్ట్రిక్ ట్రై సైకిల్స్ పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. ప్రయాణికులు కూడా దివ్యాంగుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించి, బస్సుల్లో వారికి సీట్లు కేటాయించి సహకరించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడుతూ రామవరప్పాడు, ప్రసాదంపాడు వంటి ప్రాంతాలను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వి ఎం సి లో కలిపితేనే డ్రైనేజీ, మంచి నీటి సమస్యలు పరిష్కారమవుతాయని, దీనిపై ముఖ్యమంత్రితో చర్చిస్తానన్నారు. రామవరప్పాడు లో 33 కె.వి సబ్ స్టేషన్, మూడు వాటర్ ట్యాంకుల ఏర్పాటుతో పాటు కట్ల మీద రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. రోడ్ల విస్తరణ విషయంలో ఎవరినీ ఇబ్బంది పెట్టకుండా, వ్యాపారులను ఒప్పించి అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. మల్లవల్లి ఇండస్ట్రియల్ ఏరియా విస్తరణ ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని, అలాగే భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా గన్నవరం నియోజకవర్గంలో మే నెల నుండి నిరుద్యోగుల కోసం ఉచిత ఏఐ ట్రైనింగ్ కేంద్రాన్ని ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ బ్యూరో ఇంచార్జ్ సిటిజన్ టైమ్స్ మార్చి 18**

శ్రీ పరాభవ నామ తెలుగు సంవత్సరాది పురస్కరించుకొని జిల్లా ప్రజలందరికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం అందరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం, మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సును తీసుకురావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నా. ధర్మం, భక్తి, మరియు సానుకూల ఆలోచనలతో ఈ కొత్త సంవత్సరాన్ని ప్రారంభించి, విజయవంతమైన జీవితం వైపు అడుగులు వేయాలని, జిల్లా ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## మార్కెట్ యార్డ్‌లో దివ్యాంగులకు ట్రై సైకిల్ పంపిణీ

**ముమ్మిడివరం సిటిజన్ టైమ్స్ మార్చి 18**

స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు నందు ఆల్ మైకో సంస్థ ద్వారా సరఫరా కాబడిన వికలాంగుల పరికరములు గతములో రెండు పర్యాయాలు పంపిణీ అనంతరం ఇంకనూ అర్హులైన లబ్ధిదారులకు శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు చేతుల మీదుగా ట్రై సైకిల్స్ పంపిణీ చేయబడినవి. ఈ కార్యక్రమం నందు శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఓగూరి భాగ్యశ్రీ ,మండల పరిషత్ అధ్యక్షులు కోలా గంగ భవాని బాబ్జి , ముమ్మిడివరం నియోజకవర్గం సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు,కూటమి నాయకులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె ఎల్ ఎన్ దీక్షితులు, మండల తహసిల్దార్ సుభాష్ , ముమ్మిడివరం నియోజకవర్గం లబ్ధిదారులందరూ పాల్గొన్నారు, ముమ్మిడివరం నియోజకవర్గం వెల్ఫే అసిస్టెంట్ లు పాల్గొన్నారు.





# రెడ్డి బాబుకు జిల్లా ప్రెస్ క్లబ్ రూ.10 వేలు ఆర్థిక సహాయం










**అమలాపురం సిటిజన్ టైమ్స్ మార్చి 18**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పి.నాగ శ్రీనివాసరావు అధ్యక్షతన జిల్లా ప్రెస్ క్లబ్ సమావేశం బుధవారం అమలాపురం సర్ అర్థర్ కాటన్ జిల్లా పరిషత్ అతిథి గృహంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు డాక్టర్ కె.వి.రామారావు మాట్లాడుతూ రాబోయే రోజులలో ప్రెస్ క్లబ్ సభ్యులు తరపున చేయవలసిన సంక్షేమ సేవా కార్యక్రమాలు, పాటించవలసిన నియమ నిబంధనలు, జిల్లా ప్రెస్ క్లబ్ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై ప్రెస్ క్లబ్ సభ్యులందరూ కృషి చేయాలని సూచించారు. ప్రెస్ క్లబ్ గౌరాధ్యక్షులు రెడ్డి బాబు ఇటీవల గుండెపోటుకు గురై చికిత్స పొంది,ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా ఆయనకు అమలాపురం లో జిల్లా ప్రెస్ క్లబ్ తరపున ఆర్థిక సహాయాన్ని మందులు ఖర్చులకు గాను అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా ప్రెస్ క్లబ్ అమలాపురం తరపున సాలువతో సత్కరించి, రూ.10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రెస్ క్లబ్ సభ్యులు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పి. నాగ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ మూర్తి, గౌరవాధ్యక్షులు డాక్టర్ కె.వి.రామారావు, జాయింట్ సెక్రెటరీ దేవ్ మహేష్, ట్రెజరర్ గోకర కొండ పద్మరాజు,పోలిశెట్టి బాబులు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# జగనే ఈ రాష్ట్రానికి పెద్ద ప్రాబ్లెమ్..

*జగన్ పై ప్రజల కోపం మాత్రం మెగా ఇష్యూ*

*వైసీపీ చేసిన ప్రతి తప్పు...వాళ్ళ దృష్టిలో నో ఇష్యూ నే...*

*జగన్ పై మంత్రి సుభాష్ మండిపాటు*

**రామచంద్రపురం అమరావతి సిటిజన్ టైమ్స్ మార్చి 18**

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, వైయస్ జగన్ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు జరిగిన ప్రతి తప్పును “నో ఇష్యూ”గా తీసుకున్న జగన్, ఇప్పుడు చిన్న విషయాలకే పెద్దగా మాట్లాడటం ప్రజలను మోసం చేసే ప్రయత్నమని విమర్శించారు. జగన్ పాలన అంతా ‘నో ఇష్యూ’లే తల్లిని, చెల్లిని ఆస్తి కోసం బయటకు గెంటేసినా అది నో ఇష్యూగా తీసుకున్నారు. సొంత బాబాయి హత్య కేసు చుట్టూ ఉన్న అనుమానాలున్నా ... నో ఇష్యూ....రాష్ట్రాన్ని గంజాయి, మైనింగ్, ఇసుక మాఫియాల అడ్డాగా మార్చిన పాలన... ఐనా నో ఇష్యూ.. తిరుమల పవిత్రతకు భంగం కలిగించినా చర్యలు... నో ఇష్యూగా మిగిలిపోయాయని తెలిపారు. పరామర్శల పేరుతో పేదల ప్రాణాలు కార్ల టైర్ల కింద తీసినా ... నో ఇష్యూ... సినిమా డైలాగులతో రఫా రఫా నరుకుతా అంటూ ప్రజలను రెచ్చగొట్టినా నో ఇష్యూ.... రాష్ట్రాన్ని అప్పుల బారిన పడేసి ఆర్థికంగా కుదేలుచేసినా... నో ఇష్యూగా... జే బ్రాండ్ల పేరుతో నకిలీ మద్యం అమ్మి ఎంతోమంది ప్రాణాలు బలి తీసుకున్న..... అనేక కుటుంబాలు రోడ్డున పడ్డా నో ఇష్యూ... యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేసిన పాలన... నో ఇష్యూ... పెట్టుబడుదారులు పారిపోయేలా చేసి అభివృద్ధిని అడ్డుకున్నా... నో ఇష్యూ.... రైతుల రాజధాని ఆశలను ఛిద్రము చేసినా... నో ఇష్యూ... ఇవేమీ పట్టని జగన్ రెడ్డికి ఇప్పుడు నీతులు వల్లిస్తున్నారు అంటూ

మంత్రి వాసంశెట్టి సుభాష్ దుయ్యబట్టారు. జగన్... నువ్వు మాట్లాడేది నీతి కాదు, రాజకీయ నటన మాత్రమే అని తీవ్రంగా విమర్శించారు. తప్పులు చేసి తలదించుకోవాల్సింది పోయి మళ్లీ ప్రజల ముందుకు రావడం ధైర్యం కాదు, దర్పం అన్నారు. నీ పాలనలో అన్నీ నో ఇష్యూ లే ... ఇప్పుడు లేనిపోని ఇష్యూలు సృష్టించింది కూడా జగన్ రెడ్డి నే అని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన దోపిడీ మర్చిపోయి ఇప్పుడు నీతి వాగ్దానాలు చెప్పడం ప్రజలను అవమానించడం అని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. పులి చర్మం



కప్పుకున్నా గాడిద గాడిదే.. అని ఎద్దేవా చేశారు. మంట పెట్టిన వాడే ఇప్పుడు నీళ్ళు పోస్తున్నట్టు నటిస్తున్నాడు జగన్.. జగన్ ఎన్ని తప్పులు చేసినా “నో ఇష్యూ” అన్న రోజులు ముగిశాయని, ఇప్పుడు ప్రతి తప్పు ప్రజల ముందే నిలబడుతోందని మంత్రి స్పష్టం చేశారు. ఇది నవ్యాంధ్ర ప్రదేశ్, మా నాయకులు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ మానవతా విలువలు కలిగిన వారు.. ఇక్కడ మోసపూరిత రాజకీయాలకు స్థానం లేదని మంత్రి సుభాష్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. జగన్ నాటకాలు ప్రజలంతా గమనిస్తున్నారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇకనైనా బుద్ధి తెచ్చుకుని చవక బారు రాజకీయాలు మానుకోవాలని మంత్రి సుభాష్ హితవు పలికారు.

## తహసిల్దార్‌కు వినతి పత్రం

### అందించిన బిజెపి నేతలు



**రంగారెడ్డి జిల్లా మార్చి 18 (సిటిజన్ టైమ్స్)**

శేరిలింగంపల్లి లో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ నేతలు డిమాండ్ చేశారు. వాళ్లు స్థానిక మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఆ పార్టీ నాయకుడు రవి కుమార్ యాదవ్ నేతృత్వంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను వంచిస్తోందని ఆరోపించారు. స్థానిక సమస్యలను పరిష్కరించడం తోపాటు, పెండింగులో ఉన్నటువంటి హామీలను నెరవేర్చకుంటే ఆందోళనలను ప్రతిరోజు చేపడతామని హెచ్చరించారు. ప్రజలకు అండగా ఉంటామని క్షుణ్ణంగా వివరించి చెప్పారు.

## బిఎస్ఎన్ఎల్ సేవలకు ఎటువంటి అంతరాయం లేకుండా మెరుగైన సేవలందిస్తాం....



**పిఠాపురం, సిటిజన్ టైమ్స్, మార్చి18**

కాకినాడ జిల్లా, పిఠాపురం నియోజకవర్గం, యు.కొత్తపల్లి మండలం,గోర్స రోడ్ నందు గ్రామ ప్రజలకు బిఎస్ఎన్ఎల్ సేవలు చాలా అంతరాయం ఏర్పడుతుందని, ఎక్కువ కంప్లైంట్స్ రావడంతో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిలు నీళ్లపై సరఫరా కోసం నూతనంగా వేస్తున్న పైపుల ద్వారా బిఎస్ఎన్ఎల్ వైర్లకు అంతరాయం ఏర్పడిందని, దీనివలన బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు త్వరలోనే ఎటువంటి అంతరాయం లేకుండా,అన్ని సమస్యలు పరిష్కరిస్తామని, ఎటువంటి ఆందోళన చెందవద్దని, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయి ఎస్. డిఈ ట్రాన్స్మిషన్ కాకినాడ రూరల్ పి.అనిల్ కుమార్ తెలిపారు.

## యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్...



**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్, మార్చి 18**

సఖినేటిపల్లి మండలం సఖినేటిపల్లి గ్రామంలో ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం స్థానిక సంజీవయ్య కాలనీలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తరుపున స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నల్లి విశ్వనాథ్, సర్పంచ్ గొల్లమందల చిట్టిబాబు కలసి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. పాఠశాలలో చదవడం ద్వారా పిల్లలపై ఒత్తిడి లేని వ్యక్తి లభిస్తుందని, అలాగే ఇంగ్లీష్ మీడియంలో విద్యాభ్యాసం ఉంటుందనీ, మాస్టర్ తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా నాయుకులు కే. రామ సత్యనారాయణ, మండల నాయకులు పి.సూర్య చంద్రరావు, జి. రాజబాబు, శ్రీనివాస్, రమణ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ రథం వాహన ఏర్పాటు

**అల్లవరం సిటిజన్ టైమ్స్ మార్చి 18**

మండలం లోని బోడసకుర్రు గ్రామపంచాయితీ పరిధిలో సర్పంచ్ అధ్యక్షతన స్వచ్ఛరథం వాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లలో పోగయ్యే వ్యర్థాలను సంపదగా మార్చే ఉద్దేశంతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ చేపట్టిన చెత్తకు బదులుగా నిత్యావసర వస్తువుల పంపిణీ చేయుట ఈ వాహనం యొక్క ఉద్దేశం అని తెలిపినారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు చింత0 శ్రీను, పంచాయితీ జూనియర్ అసిస్టెంట్ చిట్టిబాబు, బిల్ కలెక్టర్ వినాయకరావు, గ్రామ సచివాలయం స్టాఫ్, అంగన్వాడీ టీచర్లు, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వ కట్టుబాటు

## ముమ్మిడివరం నియోజకవర్గంలో దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం, సహాయ పరికరాల పంపిణీ

**ముమ్మిడివరం సిటిజన్ టైమ్స్ మార్చి 18**

నియోజకవర్గంలో దివ్యాంగుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ప్రభుత్వ విప్ ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) ముమ్మిడివరం నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో "దివ్యాంగ శక్తి" పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ పథకం ద్వారా దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఏడిపి పథకం అల్మిక్కో ఆధ్వర్యంలో ముమ్మిడివరం నియోజకవర్గంలోని దివ్యాంగులకు సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమం ముమ్మిడివరం మార్కెట్ యార్డ్‌లో నిర్వహించబడింది. గతంలో నిర్వహించిన పరీక్షల ద్వారా అర్హత సాధించిన లబ్ధిదారులకు పరికరాలు అందజేయడం జరుగుతుండగా, ముందస్తు విడతలో పరికరాలు పొందని 16 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వయంగా సహాయ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ, దివ్యాంగులు సమాజంలో గౌరవంగా స్వయం సమర్థులుగా జీవించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దూరదృష్టితో దివ్యాంగుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో కూటమి సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# 47 వసంతాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయక

**కలికిరి ప్రతినిధి మార్చ్ 18 సిటిజన్ టైమ్స్**

కలికిరి మండలం మహల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 47 వసంతాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కలికిరి మండలం మహల్ పంచాయతీ ఇంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1979 లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా గురువులు శ్రీనివాసులు రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, బ్రహ్మ రెడ్డి లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ప్రిన్సిపాల్ అయిన అలనాటి పూర్వ విద్యార్థి మొహిద్దీన్ భాషా అధ్యక్షత వహించారు. ఎస్వీబీసీ రిటైర్డ్ ఉద్యోగి, సీనియర్ జర్నలిస్ట్ నామా వరదరాజులు స్వాగతం పలికారు. అలనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పాఠశాలలో మెరిట్ విద్యార్థులకు తమ బ్యాచ్ తరపున త్వరలో అవార్డ్ ప్రకటించాలని వారు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సర్దార్ ఖాన్, సి.రామచందయ్య, రమేష్, చెన్నకేశవులు, చలపతి, సివి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి క్షేత్రంలో నాలుగవ రోజు అధ్యయనోత్సవాలు

**గరుడ, సింహ, హంస వాహనాలపై స్వామివారి దివ్య విహారం...**

**వాహన సేవలో పాల్గొన్న డిప్యూటీ కమిషనర్...**





**ఆత్రేయపురం సిటిజన్ టైమ్స్ మార్చి 18**

కొనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న అధ్యయనోత్సవాలు నాలుగవ రోజు ఘనంగా కొనసాగాయి. ఉదయం తీర్థ బిందె నదీజలాల సేకరణతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం శ్రీ వేంకటేశ్వర సహిత లక్ష్మి హోమం నిర్వహించారు. నిత్యసేవల్లో భాగంగా దివ్యప్రబంధ పారాయణం భక్తిశ్రద్ధలతో సాగింది. సాయంత్రం గ్రామోత్సవంలో భాగంగా పల్లకీ సేవతో పాటు గరుడ, సింహ, హంస వాహనాలపై స్వామివారు విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు స్వామివారి వాహన సేవలో పాల్గొన్నారు. ఈ వైభవోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటి కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు సారథ్యంలో కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు సిస్ట కుటుంబరావు,వాడపల్లి సుందర శేషావతారం, అర్చకులు, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

# ఎంపీ పుట్టా మహేష్ను వెంటనే బర్తరఫ్ చేయాలి

## – వైసీపీ నేత కుంచే రమణారావు

**అమలాపురం సిటిజన్ టైమ్స్ మార్చి 18**

టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ డ్రగ్స్ పార్టీలో అడ్డంగా దొరికిపోయిన ఘటనపై వైఎస్సార్ సీపీ నాయకులు కుంచే రమణారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏలూరు లోక్ సభ సభ్యుడు మహేష్ యాదవ్ ఇతర మాజీ ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలతో కలిసి రేవ్ పార్టీలో డ్రగ్స్ సేవిస్తూ పోలీసులకు చిక్కడం రాష్ట్రానికే అవమానకరమని అన్నారు. బయట డ్రగ్స్ నిర్మూలన గురించి ఉపన్యాసాలు ఇచ్చే చంద్ర బాబు, లోపల ఇలాంటి డ్రగ్స్ బానిసలను చట్టసభల్లో కూర్చోబెట్టారని ధ్వజమెత్తారు. పట్టుబడిన తర్వాత పోలీసుల ఈగిల్ టీం పైనే కాల్పులు జర పడం గూండా రాజ్యానికి నిదర్శమని అన్నారు. ఇంత దారుణంగా అధికార పార్టీ ఎంపీ ఇలా డ్రగ్స్ సేవిస్తూ పట్టుబడినా ఇంకా టీడీపీ స్పందించక పోవడం దారుణమన్నారు. ఆయనతో ఎందుకు రాజీనామా చేయించడం లేదని ప్రశ్నించారు. డ్రగ్స్ నిర్మూలించాలని బయట ప్రచారాలు చేస్తూ లోపల మాత్రం అవే డ్రగ్స్ తీసుకుంటుండడం సిగ్గు చేటు అనిపించడం లేదా అని రమణారావు నిలదీశారు.



# నిరుపేదలకు నిత్యవసర వస్తువులు,దుస్తులు పంపిణీ



**మార్కాపురం, సిటిజన్ టైమ్స్ మార్చి 18**

సేవే శ్వాసగా మాస్టర్ ఫౌండేషన్ ముందడుగు వేస్తోందని ఆ సంస్థ ప్రతినిధి, వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ తెలిపారు. ప్రతి ఏడాది రంజాన్ సందర్భంగా నిరుపేదలకు కుల మతాలకతీతంగా నిత్యవసర వస్తువులు దుస్తుల పంపిణీ చేసారు. ఈ ఏడాది కూడా అదే రీతిలో నిరుపేద ముస్లింలకు పేదలకు నిత్యవసర వస్తువులు, దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు. గతంలో మార్కాపురం పట్టణంలో కొంతమంది పేద మహిళలకు గుర్తించి వారికి కుట్టు మిషన్ లో శిక్షణ ఇప్పించి వారు ఆర్థికంగా నిలబడెందుకు కుట్టు మిషను ఉచితంగా పంపిణ్ణి చేసి వారి జీవనోపాడికి ఆసరాగా నిలిచారు. ఈ సేవా కార్యక్రమాలను తమ మాస్టర్ ఫౌండేషన్ ద్వారా నిరంతరం కొనసాగిస్తుంటామని తమ ఊపిరి ఉన్నంతవరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతుంటాయని ఆయన తెలిపారు. రంజాన్ మాసం సందర్భంగా అల్లాహ్ తో వైసీపీ మళ్ళీ అధికారంలోకి రావాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. కూటమి పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందని, వైయస్ జగన్ మరోసారి సీఎం అయితేనే రాష్ట్రంలోని పేదల భవిష్యత్తు బాగుపడుతుందని ఆయన వ్యాఖ్యానించారు. మళ్లీ రావాలి జగన్ కావాలి వైసిపి పాలన అని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన వెల్లడించాడు. ప్రతి వైసీపీ కార్యకర్త మరింత కష్టపడి వైసిపి అధికారంలోకి వచ్చేలా వైయస్ జగన్ మరోమారు సీఎం అయ్యేలా ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన కోరారు.

# గిద్దలూరు బాలికల వసతి గృహానికి ఇన్వర్టర్ ను బహుకరించిన సబ్ రిజిస్టర్ ఇసాక్

## రూ. 60 వేల విలువైన ఇన్వర్టర్ విరాళం -విద్యార్థినులకు పెన్నులు, స్వీట్ల పంపిణీ

## అధికారి హోదాలో ఉండి సామాజిక బాధ్యత చాటుకున్న ఇసాక్





**గిద్దలూరు, సిటిజన్ టైమ్స్ మార్చి 18**

పదవిలో ఉండి ప్రజలకు సేవ చేయడమే కాకుండా, సామాజిక బాధ్యతతో విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలవవచ్చని గిద్దలూరు సబ్ రిజిస్ట్రార్ పి. ఇసాక్ నిరూపించారు. గిద్దలూరు పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహం-1 లో చదువుకుంటున్న విద్యార్థినులకు విద్యుత్ అంతరాయం కలగకుండా ఉండేందుకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది సహకారంతో బుధవారం సుమారు రూ. 60,000 విలువైన భారీ ఇన్వర్టర్ సెట్‌ను బహుకరించారు. వసతి గృహంలో విద్యుత్ కోతలు ఏర్పడటం వల్ల విద్యార్థినులు చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం ఇసాక్ దృష్టికి రాగా స్పందించిన ఆయన, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది సహకారంతో ఇన్వర్టర్ కొనుగోలు చేసి వసతి గృహానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు చదువులో వెనుకబడకూడదని, ముఖ్యంగా పరీక్షల సమయంలో విద్యుత్ సమస్యలు వారి ఏకాగ్రతను దెబ్బతీస్తాయని, అందుకే ఈ చిన్న సాయం చేయదలచామని తెలిపారు. అలాగే విద్యార్థులంతా కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆశించారు. అలాగే విద్యార్థినులందరికీ అవసరమైన పెన్నులను, మనోల్లాసం కోసం స్వీట్లను పంపిణీ చేశారు. ఒక ఉన్నత అధికారి తమ వసతి గృహానికి వచ్చి తమ కష్టాలను తీర్చడమే కాకుండా, తమతో కలిసి సమయాన్ని గడపడం పట్ల విద్యార్థినులు హర్షం వ్యక్తం చేశారు. అధికారుల హోదాలో ఉండి కూడా విద్యార్థుల అవసరాలను గుర్తించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన సబ్ రిజిస్ట్రార్ కి, వారి కార్యాలయ సిబ్బందికి వసతి గృహ వార్డెన్ జయమ్మ , విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది ,విద్యార్థినులు పాల్గొన్నారు.

## పాఠశాలలు ఆకస్మిక తనిఖీ

# ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు, సిటిజన్ టైమ్స్ మార్చి 18**

గిద్దలూరు పట్టణంలోని యాదవ బజారులో గల జడ్.పి. హై స్కూల్‌ను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు పాఠశాలలో విద్యా బోధన, మౌలిక వసతులు, విద్యార్థుల హాజరు వంటి అంశాలను పరిశీలించి, ఉపాధ్యాయులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాస స్థాయిని తెలుసుకొని, మరింత మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలని ప్రోత్సహించారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించి భోజనం రుచి, రోజూ వారి మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు ప్రతీ తరగతి గదిలోకి వెళ్లి పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి అసౌకర్యాన్ని అడుగగా విద్యార్థులు తరగతి గదిలో ఎండలు ఎక్కువగా ఉన్నాయని ఫ్యాన్ లు లేక ఇబ్బంది గా ఉంది అని ఎమ్మెల్యే ను అడిగారు, వ తక్షిణమే 10 ఫ్యాన్ లు స్వయంగా అమలు చేశారు . బిల్డింగ్ పనులు పూర్తి కాని వాటికి వివరాలు తెలుసుకొని వెంటనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.

# పదో తరగతి పబ్లిక్ పరీక్షలను పరిశీలించిన ఎంఈఓ జె ప్రసాదరావు


**సి ఎస్ పురం, సిటిజన్ టైమ్స్ మార్చి 18**

మండల కేంద్రంలోని సి ఎస్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు రత్నం జూనియర్ కళాశాల లోని పరీక్ష కేంద్రాలలో నిర్వహించిన పదవ తరగతి హిందీ పబ్లిక్ పరీక్షలను మండల విద్యాశాఖాధికారి జె ప్రసాదరావు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సి ఎస్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పరీక్షా కేంద్రంలో మొత్తం 246 మంది విద్యార్థులకు గాను మొత్తం హాజరైనట్లు అలాగే రత్నం జూనియర్ కళాశాలలో నిర్వహించిన పరీక్షా కేంద్రంలో 106 మంది విద్యార్థులకు గాను 104 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు మొత్తం రెండు పరీక్ష కేంద్రాల్లో 352 మంది విద్యార్థులకు గాను 350 మంది పరీక్షలకు హాజరై పరీక్షలు రాసినట్లు తెలిపారు పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించామని అధికారుల పర్యవేక్షణలో పరీక్షలు సజావుగా జరిగాయని అన్నారు.

# తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డా. ఏలూరి**

**మార్కాపురం, సిటిజన్ టైమ్స్ మార్చి 18**



తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో ప్రజలకు, పార్టీ నేతలకు, కార్యకర్తలకు, హిందూ బంధువులందరికీ శ్రీ. పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలు, కొత్త విజయాలతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఉగాది పచ్చడిలోని ఆరు రుచులు జీవితంలోని వివిధ అనుభవాలకు ప్రతీకలని, ఆనందం, దుఃఖం, కోపం, భయం, ఆశ్చర్యం, విరక్తి అన్నీ సమానంగా స్వీకరించాల్సిన అవసరాన్ని ఈ పండుగ మనకు గుర్తు చేస్తుందని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని కోరుకుంటూ, సమాజంలో సౌహార్దం, శాంతి నెలకొనాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్య నేరం

**పొన్నలూరు, సిటిజన్ టైమ్స్ మార్చి 18**

మండలంలోని తిమ్మపాలెం, రావులకొల్లు గ్రామాలలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో బుధవారం లింగ నిర్ధారణ పరీక్షలపై అవగాహన కల్పించారు. అంగనవాడి టీచర్ లక్ష్మీ ప్రశాంతి మాట్లాడుతూ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని లింగ నిర్ధారణ పరీక్షలు చేసి చట్టాన్ని అతిక్రమించిన వారికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష, 10000 జరిమానా, వైద్యులు లింగనిద్దారణ పరీక్షలు చేసినట్లయితే మూడు సంవత్సరాలు జైలు శిక్ష, 50,000 జరిమానా తో పాటు, వైద్య ధ్రువీకరణ పత్రం రద్దు చేస్తారని తెలిపారు, బాల్య వివాహాలు నిషేధ చట్టం ప్రకారం 18 వేళ్ళలోపు ఆడపిల్లలకు, 21 వేళ్ళ లోపు మగ పిల్లలకు వివాహం చేయటం చట్టరీత్యా నేరమని, బాల్యవాలను ప్రత్యక్షంగా కాని పరోక్షంగా గాని ప్రోత్సహించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రవి, అంగన్వాడి టీచర్ బి శిరీష, కృష్ణవేణి, హైమావతి, నాయకులు పెద్ద తిరుపాలు ఆశా, చిన్నారి తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# 'రామాయణ 2'.. నితేష్ తివారీ ధీమా వెనుక అసలు కథేంటి?


భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ఒక భారీ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్తుందంటేనే ఎన్నో లెక్కలు ఉంటాయి. అలాంటిది పార్ట్ 1 విడుదల కాకముందే, రెండో భాగం షూటింగ్ మొదలుపెట్టడం అనేది మామూలు విషయం కాదు. గతంలో రాజమౌళి 'బాహుబలి'కి, మణిరత్నం 'పొన్నియిన్ సెల్వన్'కు ఇలాంటి సాహసమే చేశారు. ఇప్పుడు నితేష్ తివారీ తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'రామాయణ' విషయంలో అదే బాటలో పయనిస్తున్నారు. అసలు మొదటి భాగం ఫలితం తెలియకుండానే రెండో భాగంపై ఇంతటి ధీమా చూపించడం వెనుక ఉన్న రహస్యం ఏంటనేది ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. ?దీనికి ప్రధాన కారణం లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ఒక ప్రత్యేక స్క్రీనింగ్ అని తెలుస్తోంది. పార్ట్ 1 కి సంబంధించిన రఫ్ కట్‌ను అక్కడ ప్రదర్శించగా, విజువల్స్ కథా గమనం చూసి మేకర్స్ షాక్ అయ్యారట.



హాలీవుడ్ స్థాయి టెక్నికల్ వాల్యూస్‌తో సినిమా అద్భుతంగా వచ్చిందనే నమ్మకం కలగడంతో, ఏమాత్రం ఆలస్యం చేయకుండా పార్ట్ 2 పనులను వేగవంతం చేశారు. రన్బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా ఇప్పటికే తమ పాత్రల్లో పరకాయ ప్రవేశం చేయడంతో, అదే ఫ్లోలో లంక ప్రయాణానికి సంబంధించిన కీలక ఘట్టాలను కూడా పూర్తి చేయాలని దర్శకుడు భావిస్తున్నారు.?ఇలా రెండు భాగాలను ఏకకాలంలో ప్లాన్ చేయడం వెనుక ఒక బలమైన ప్లస్ పాయింట్ ఉంది. నటీనటుల లుక్స్ వారి బాడీ లాంగ్వేజ్‌లో ఎటువంటి తేడా రాకుండా జాగ్రత్త పడవచ్చు. ముఖ్యంగా రామాయణం లాంటి ఇతిహాసాన్ని వెండితెరపై చూపిస్తున్నప్పుడు కంటిన్యూటీ చాలా ముఖ్యం. లంక వైపు సాగే ప్రయాణం, హనుమంతుడిగా సన్నీ డియోల్ ఎంట్రీ వంటి కీలక సీన్లు పార్ట్ 2 లోనే ఎక్కువగా ఉంటాయి. అందుకే ఒక షెడ్యూల్ పూర్తి కాగానే వెంటనే రెండో భాగం సెట్స్‌ను సిద్ధం చేసి, షూటింగ్ గ్యాప్ లేకుండా చూసుకుంటున్నారు.?అయితే ఇందులో రిస్క్ కూడా లేకపోలేదు. సుమారు రూ. 4000 కోట్ల భారీ పెట్టుబడితో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌లో పార్ట్ 1 ఫలితంపైనే పార్ట్ 2 భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. ఒకవేళ మొదటి భాగానికి ఆశించిన స్పందన రాకపోతే రెండో భాగం పరిస్థితి ఏంటనే ప్రశ్న సహజంగానే వస్తుంది. కానీ రామాయణంకు ఉండే బజ్ వేరు, దాన్ని సరైన పద్ధతిలో విజువల్ వండర్‌గా చూపిస్తే ప్రేక్షకులు ఖచ్చితంగా ఆదరిస్తారనేది మేకర్స్ నమ్మకం. పైగా యాష్ లాంటి స్టార్ రావణుడిగా నటిస్తుండటం సినిమాకు పాన్ ఇండియా స్థాయిలో పెద్ద క్రేజ్‌ను తెచ్చిపెడుతోంది.?ప్రస్తుతం ముంబైలో జరుగుతున్న షెడ్యూల్‌లో రాముడి వనవాసం తర్వాత జరిగే కీలక ఘట్టాలను చిత్రీకరిస్తున్నారు. సీతమ్మ అపహరణ తర్వాత రాముడిలోని అలజడి, ఆపై హనుమంతుడిని కలవడం వంటి భావోద్వేగ సీన్లతో పాటు భారీ యుద్ధ సన్నివేశాలను కూడా ఈ షెడ్యూల్‌లో ప్లాన్ చేశారు. టెక్నాలజీ పరంగా కూడా ఎక్కడా రాజీ పడకుండా, అంతర్జాతీయ సాంకేతిక నిపుణుల సలహాలతో విజువల్ ఎఫెక్ట్స్‌ను రూపొందిస్తున్నారు. 2026 దీపావళికి మొదటి భాగం విడుదల చేసేలా మేకర్స్ పక్కా ప్రణాళికతో ఉన్నారు. 'రామాయణ' టీమ్ చేస్తున్న ఈ సాహసం భారతీయ సినిమా స్థాయిని మరో మెట్టు ఎక్కించేలా కనిపిస్తోంది. మరి 2027లో రాబోయే రెండో భాగం నాటికి మొదటి భాగం ఎటువంటి అంచనాలను క్రియేట్ చేస్తుందో వేచి చూడాలి.



పెద్ది పట్ల తనకున్న ప్రేమను వ్యక్తం చేసింది వేదవికా



అద్భుతమైన ఎత్నిక్ లుక్‌తో సంయుక్తా మీనన్ తలదాచుకుంది

# సన్‌రైజర్స్ కెప్టెన్‌గా ఇషాన్ కిషన్.. వైస్ కెప్టెన్‌గా అభిషేక్ శర్మ




ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ (SRH) కీలక ప్రకటన చేసింది. రెగ్యులర్ కెప్టెన్, ఆస్ట్రేలియా దిగ్గజం పాట్ కమిన్స్ గాయం నుంచి ఇంకా కోలుకోకపోవడంతో తొలి కొన్ని మ్యాచ్‌లకు వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ జట్టుకు నాయకత్వం వహిస్తాడని ఫ్రాంచైజీ ప్రకటించింది. యువ సంచలనం అభిషేక్ శర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.

"గాయం నుంచి కోలుకుంటున్నందున పాట్ కమిన్స్ కొన్ని మ్యాచ్‌లకు దూరమవుతాడు. అతను తిరిగి వచ్చే వరకు ఇషాన్ కిషన్ కెప్టెన్‌గా, అభిషేక్ శర్మ వైస్ కెప్టెన్‌గా ఉంటారు" అని సన్‌రైజర్స్ తమ ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పోస్ట్ చేసింది.

గతేడాది డిసెంబర్ లో వెస్టిండీస్ పర్యటన తర్వాత వెన్ను గాయంతో బాధపడుతున్న కమిన్స్, అప్పటి నుంచి క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. ఈ గాయం కారణంగానే అతను యాషెస్ సిరీస్‌లోని చివరి మ్యాచ్‌లు, 2026 టీ20 ప్రపంచకప్‌కు కూడా దూరమయ్యాడు. ఐపీఎల్ 2026 సీజన్ మలి దశలో అతను జట్టుతో చేరే అవకాశం ఉంది.

2025 నుంచి సన్‌రైజర్స్ జట్టులో ఉన్న ఇషాన్ కిషన్, ఇటీవల దేశవాళీ సీజన్‌లో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ గెలిచిన జార్ఖండ్ జట్టుకు విజయవంతంగా నాయకత్వం వహించాడు. అయితే, ఐపీఎల్‌లో కెప్టెన్‌గా అతనికి ఇదే తొలిసారి కావడం విశేషం. ఐపీఎల్ 2016 విజేత అయిన సన్‌రైజర్స్ హైదరాబాద్, తమ 2026 సీజన్ ను ఈ నెల 28న బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (RCB)తో జరగనున్న మ్యాచ్‌తో ప్రారంభించనుంది. ఇక, ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో భారత్ విజయంలో ఇషాన్, అభిషేక్ ఇద్దరూ కీలక పాత్ర పోషించారు. అయితే, అనుభవంలో 27 ఏళ్ల ఇషాన్ సీనియర్ కావడంతో అతనికి కెప్టెన్సీ దక్కింది. ఇషాన్ ఇప్పటివరకు 119 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడగా, 25 ఏళ్ల అభిషేక్ 77 మ్యాచ్‌లలో ఆడాడు. కమిన్స్ సారథ్యంలో ఎస్‌ఆర్‌హెచ్ 30 మ్యాచ్‌లు ఆడి 15 విజయాలు సాధించింది. 2024లో జట్టును ఫైనల్‌కు తీసుకెళ్లగా, గత సీజన్‌లో ఆరో స్థానంలో నిలిపాడు.

# హేజిల్‌వుడ్ ఔట్, వెంకటేష్ అయ్యర్‌కు నో ఛాన్స్.. SRH మ్యాచ్‌కు RCB తుది జట్టు ఇదే!




ఐపీఎల్ 2026 సీజన్‌లో డిఫెండింగ్ చాంపియన్ గా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు బరిలోకి దిగబోతుంది. ఈ ఎడిషన్ లో తమ టైటిల్ ని డిఫెన్స్ చేసుకునేందుకు ప్లాన్ చేస్తుంది. మార్చి 28న ప్రారంభం కానున్న తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తో ఎం. చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ తలపడనుంది. కాగా గత సీజన్‌లో టైటిల్ సాధించిన జట్టుని ఆర్సీబీ యాజమాన్యం అలాగే కొనసాగించింది. తక్కువ బడ్జెట్‌తో వేలంలో పాల్గొన్నప్పటికీ టీమ్ ని మరింత బలోపేతం చేసేలా పలు నిర్ణయాలు తీసుకుంది. కెప్టెన్‌గా రజత్ పటిదార్ కే మళ్లీ బాధ్యతలు అప్పగించింది. 2025 సీజన్‌లో గాయంతో ఇబ్బంది పడినప్పటికీ ఈసారి మంచి ప్రదర్శన ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఓపెనింగ్‌లో ఫిల్ సాల్ట్-- విరాట్ కోహ్లీ జోడీ మళ్లీ జట్టుని ముందుండి నడిపించనుంది. గత సీజన్‌లో ఈ జోడీ జట్టుకు అద్భుతమైన ప్రదర్శనలతో టీమ్ విజయాల్లో కీలక పాత్ర పోషించింది. నెంబర్-3లో దేవదత్ పడిక్కల్ స్థానం దాదాపు ఫిక్స్ కావడంతో.. వెంకటేష్ అయ్యర్‌కు స్టార్టింగ్ మ్యాచ్‌లో అవకాశం దక్కకపోవచ్చు. ఇక మిడిల్ ఆర్డర్‌లో టిమ్ డేవిడ్, జితేష్ శర్మ, రోమారియో షెఫర్డ్ కీలక పాత్ర పోషించనున్నారు. అలాగే ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా కూడా జట్టులో కీలకంగా మారనున్నాడు. అలాగే బౌలింగ్ విభాగంలో ఆర్సీబీకి కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. స్టార్ పేసర్ జోష్ హేజిల్‌వుడ్ గాయంతో పలు మ్యాచ్‌లకు దూరమయ్యే అవకాశం కనిపిస్తుంది. అతని స్థానంలో జాకబ్ డఫీ లేదా నువాన్ తుషారా టీమ్ లోకి వచ్చే ఛాన్స్ ఉంది. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు పేస్ విభాగాన్ని భువనేశ్వర్ కుమార్ నడిపించనున్నాడు. స్పిన్ విభాగంలో సుయాష్ శర్మ కీలక పాత్ర పోషించే ఛాన్స్ ఉంది. యువ ఆటగాళ్లు మంగేష్ యాదవ్, రసీఖ్ సల్మాన్ దార్ కూడా తుద జట్టులో స్థానం కోసం పోటీ పడుతున్నారు. దీంతో గత సీజన్‌లో విజయాన్ని అందించిన ఓపెనింగ్ కాంబినేషన్‌ను కొనసాగిస్తూ, నాలుగు మార్పులతో ఆర్సీబీ కొత్త సీజన్‌కు రెడీ అయింది. టైటిల్ డిఫెన్స్‌లో ఆర్సీబీ ఎలా రాణిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

**రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు అంచనా:**

ఆర్సీబీ జట్టు: ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, రజత్ పటిదార్(కెప్టెన్), టిమ్ డేవిడ్, జితేష్ శర్మ, రోమారియో షెఫర్డ్, కృనాల్ పాండ్యా, జాకబ్ డఫీ, భువనేశ్వర్ కుమార్, సుయాష్ శర్మ.

# టెస్టుల్లో భారత జట్టు వైఫల్యాలు.. గంభీర్ ఆసక్తికర వ్యాఖ్యలు





భారత జాతీయ క్రికెట్ జట్టుకు వైట్‌బాల్ క్రికెట్‌లో గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత అద్భుతమైన విజయాలను నమోదు చేసింది. 2024 టీ20 వరల్డ్ కప్ తర్వాత ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ, 2025, 2026లలో వరుసగా టీ20 వరల్డ్ కప్ ని కైవసం చేసుకుంది. కానీ టెస్ట్ క్రికెట్‌లో మాత్రం భారత జట్టు ఆశించిన మేర స్థాయిలో ప్రదర్శన చేయడం లేదు. బంగ్లాదేశ్, వెస్టిండీస్‌పై మాత్రమే సిరీస్‌లు గెలిచిన భారత్, స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో 3---0తో వైట్‌వాష్‌కు గురి కావడం, 2024- 25 బోర్డర్-గవాస్కర్ ట్రోఫీను కోల్పోయింది.. ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను 2- 2తో డ్రా చేసుకున్నప్పటికీ.. దక్షిణాఫ్రికాతో 2- 0 తేడాతో పరాజయం పాలైంది.టెస్టుల్లో భారత జట్టు ప్రదర్శనపై టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పందిస్తూ.. జట్టు ప్రస్తుతం ట్రాన్సిషన్ దశలో ఉందని పేర్కొన్నారు. న్యూజిలాండ్ సిరీస్ ఆడిన జట్టు, దక్షిణాఫ్రికా సిరీస్ ఆడిన టీమ్ పూర్తిగా భిన్నం.. ఈ రెండు సిరీస్‌లను ఒకేలా చూడటం సరికాదు.. జట్టు ఫలితాల బాధ్యత నాదే.. విమర్శలు స్వాగతిస్తాను.. కానీ జట్టు మార్పు దశలో ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని ఆయన తెలిపారు. అలాగే ఇంగ్లాండ్‌లో భారత్ సాధించిన విజయాలను కూడా గుర్తు చేశారు. కాబట్టి ఒక్క సిరీస్ ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడం తగదని గంభీర్ సూచించారు. న్యూజిలాండ్ సిరీస్ సమయంలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ జట్టులో ఉన్నారు.. వీరిద్దరూ 2025 మేలో టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లో రోహిత్ ఫామ్‌లో లేకపోవడంతో చివరి టెస్ట్‌కు తానే తప్పుకున్నాడు.. అనంతరం టెస్ట్ జట్టుకు కొత్త నాయకత్వాన్ని ఎంపిక చేసిన సెలక్షన్ కమిటీ, శుభ్‌మన్ గిల్ ని కెప్టెన్‌గా, రిషభ్ పంత్ ని వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేసింది. గిల్ నాయకత్వంలో ఇంగ్లాండ్‌లో జట్టు మెరుగైన ప్రదర్శన కనబర్చినప్పటికీ, స్వదేశంలో దక్షిణాఫ్రికా చేతిలో ఘరంగా ఓడిపోయింది.

Printed, published,and owned by kancherla Sandeep kumar. Published at Door. No. 19-57, Deendayalpuram, mudasarlova, Visakhapatanam, Andrapradesh 530040.
Printed at Sri Sai Ganga printer's and publications flat no. 504,Bharat towers, 5th lane, Dwarakanagar, Visakhapatanam,Andrapradesh 530016.
Editor. Kancherla Sandeep Kumar. RNI No. APTEL /2009/28868.PHONE No. 9966447776